RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 170 పేజీలు - 08 ఆదివారం 17 మే 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## పోలీసులకు లొంగిపోయిన భగీరథ

- లాయర్ల సమక్షంలో అప్పగించానన్న బండి
- నార్సింగ్ వద్ద అదుపులోకి తీసుకున్నట్లు పోలీసుల వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,మే 16:** పోక్సో కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి సాయి భగీరథ్ ఎట్టకేలకు పోలీసుల ఎదుట లొంగిపోయారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడు భగీరథ్‌ను అడ్వకేట్ల సమక్షంలో పోలీసులకు అప్పగించారు. చట్టం మీద గౌరవంతోనే భగీరథ్‌ను పోలీసులకు మిగతా2లో...

## ఐసిసి టెర్రరిస్ట్ అబూ బిలాల్ అల్ మినుకీ హతం

- నైజీరియాతో కలసి అంతమొందించిన అమెరికా
- మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాదిని అంతమొందించినట్లు ట్రంప్ ప్రకటన




### ప్రజా పాలన - ప్రగతి
## ప్రణాళిక

- 18నుండి 23వరకు క్రీడా పర్యాటక వారోత్సవాలు
- జిల్లా కలెక్టర్లతో సిఎస్ టెలికాన్ఫరెన్స్



**తొలి అక్షరం/హైదరాబాద్,మే 16:** ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 18 తేదీ నుండి 23వ తేదీ వరకు నిర్వహించే యువజన, క్రీడా, పర్యాటక వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మే 18 నుండి 23 వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాల నిర్వహణపై స్పెషల్ సిఎస్ లు జయేష్ రంజన్, వాణి ప్రసాద్‌లతో మిగతా2లో...

## పెట్రో ధరల పెంపు.. ప్రజల నెత్తిన పిడుగు

- ఈ నిర్ణయంతో అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం
- ధరల పెంపు దారుణం అంటూ ఎక్స్‌లో సిఎం రేవంత్ పోస్ట్



**తొలి అక్షరం/హైదరాబాద్,మే 16:** పెట్రో ధరల పెంపు వల్ల నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుల పాలిట పిడుగుపాటు అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై స్పందించారు. నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న పెట్రోల్, డీజిల్ ధరల పెంపు నిర్ణయం ఏ మాత్రం సమర్థనీయం కాదని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం చూపుతుందని తెలిపారు.మోదీ ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత విధానాల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని సీఎం విమర్శించారు. ఆత్మనిర్భర్ కేవలం ఓట్లు రాల్చే నినాదమే తప్ప.. ఫలితాలు తెచ్చిన పాలసీ కాదన్నది తేలిపోయిందని సీఎం అన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయని... యువత ఉపాధికి గ్యారెంటీ లేని పరిస్థితి దాపురించిందని వ్యాఖ్యానించారు. రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామన్న హామీ ఒట్టి మాటగా మిగిలిందన్నారు. గత పదేళ్లుగా రూపాయి విలువ పతనమవుతూ వస్తోందని... ఇప్పుడు ఆ పతనం పరాకాష్ఠకు చేరిందని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఇరాన్ - ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే అంటూ మిగతా2లో...

## జూన్ 25 నుంచి సర్ ప్రక్రియ

- ఇంటింటికి వెళ్లి బిఎల్‌వోల పరిశీలన
- సీఈవో సుదర్శన్ రెడ్డి వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,మే 16:** దేశ వ్యాప్తంగా సర్ పక్రియ ప్రారంభమైందని.. తెలంగాణలో జూన్ 25 నుంచి ఈ పక్రియ మొదలవుతుందని సీఈవో సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఇంటింటికీ వెళ్లి బీఎల్‌వో లు ప్రత్యేక సర్వే చేస్తారని అన్నారు. ప్రతి ఓటరుకూ ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తారని.. ప్రతి ఇంటినీ కనీసం మూడు సార్లు బీఎల్‌వో సందర్శిస్తారని చెప్పారు. కొత్త ఓటర్ల వివరాలను ఫారం-6లో ప్రత్యేకంగా నమోదు చేస్తారన్నారు. వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనూ ఎన్యుమరేషన్ అవకాశం ఉందని తెలిపారు. హెల్ప్‌లైన్ 1950తో పాటు కాల్ యువర్ బిలెస్‌వో సదుపాయం కల్పించినట్లు చెప్పారు. ఎన్యుమరేషన్ దశలో ఫారం తప్ప అదనపు పత్రాలు అవసరం లేదని సీఈవో తెలిపారు. ఫారం ఇచ్చిన వారందరి పేర్లు డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో చేర్చుతారని, ఫారం ఇవ్వని ఓటర్ల జాబితా బూత్ వారీగా ప్రదర్శిస్తారని తెలిపారు. డ్రాఫ్ట్ రోల్స్ తర్వాత మిగతా2లో...



## నెదర్లాండ్స్ పర్యటనలో ప్రధాని మోడీ

- మోడీకి ప్రవాసభారతీయులు ఘన స్వాగతం
- సెమీ కండక్టర్ల విషయలంఓ భారత్ దూసుకెళ్తోందని వెల్లడి
- యూనికార్న్ సంస్థలు వందకు చేరాయని ప్రకటన
- మన సంస్కృతీసంప్రదాయాలు చిరస్మరణీయమని కితాబు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే 16:** సెమీకండక్టర్ల విషయం లో భారత్ కీలక ముందడుగు వేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశం అభివృద్ధిలో దూసుకెళ్తోందని నరేంద్ర మోదీ అన్నారు. మిగతా2లో...

## నీట్ పేపర్ లీక్ వ్యవహారం.. ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించండి

- మోడీని డిమాండ్ చేసిన రాహుల్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే 16:** సంచలనం సృష్టించిన 'నీట్' ప్రశ్నాపత్రం లీక్‌కు సంబంధించి కేంద్రంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ శనివారంనాడు విమర్శలు కొనసాగించారు. తక్షణం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. మిగతా2లో...




బుల్లెట్ బండి ఎక్కిన చంద్రబాబు

## మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు

- నమ్మకమైన బ్యాంక్‌గా స్త్రీనిధి ఎదగాలి: మంత్రి సీతక్క సూచన



**తొలి అక్షరం/హైదరాబాద్,మే 16:** ఉద్యోగులు హక్కులతో పాటు విధులు కూడా గుర్తుంచుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. స్త్రీనిధి సంస్థను అందరం కాపాడుకోవాలన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు స్త్రీనిధి తోడ్పాటు అందిస్తోందని వెల్లడించారు. మైక్రో ఫైనాన్స్ బాధల నుంచి మహిళలకు విముక్తి కోసం స్త్రీనిధి ఏర్పాటయిందని తెలిపారు. ఇప్పటివరకు రూ.24 వేల కోట్ల రుణాలు పంపిణీ చేసిన స్త్రీనిధి అని చెప్పారు. 32 లక్షల మహిళలకు రుణాలు అందించిందని స్పష్టం చేశారు. తెలంగాణ మహిళలకు నమ్మకమైన బ్యాంక్‌గా స్త్రీనిధి మిగతా2లో...

## 20న రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్

- ఆన్‌లైన్ మెడికల్ దందాకు వ్యతిరేకంగా నిర్ణయం




**తొలి అక్షరం/విజయవాడ,మే 16:** మే 20న రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్ కానున్నాయి. కేంద్ర ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా బందుకు డ్రగ్స్ కంట్రోల్ ఆఫీసర్స్ ఇండియా వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపునిచ్చింది.. కోవిడ్ సమయంలో వచ్చిన ఆదేశాలను అడ్డంగా పెట్టుకుని అక్రమ దందా జరుగుతుందని ఆరోపించింది. ఆన్‌లైన్ బిజినెస్ లో నకిలీ మందులతో పాటు ప్రమాదకరమైన మందులు సరఫరా అవుతున్నాయని అసోసియేషన్ పేర్కొన్నది.. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఆన్‌లైన్ సేవలకు ఫుల్ స్టాప్ పెట్టాలని అసోసియేషన్ డిమాండ్ చేస్తోంది. దీనివల్ల సామాన్య ప్రజలు మందులు కొనుగోలు చేయడంలో ఇబ్బందులు ఎదుర్కోవచ్చు. ఆన్‌లైన్‌లో మందులు విక్రయించే ఈ-ఫార్మసీ మిగతా2లో...

# మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు

(మొదటి పేజీ తరువాయి)

ఎదగాలన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా తెలంగాణ స్త్రీనిధి మోడల్‌ను అనుసరిస్తున్నాయని.. మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతున్న స్త్రీ నిధి బ్యాంక్‌పై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తప్పుడు ఆరోపణలు వస్తే వెంటనే వెరిఫై చేసి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అప్పుడు ఆరోపణలతో సంస్థ ప్రతిష్ట దెబ్బతినకూడదని మంత్రి వివరించా రు. మహిళల అభివృద్ధే సమాజ అభివృద్ధికి పునాది అని చెప్పారు.

చిన్న వ్యాపారాలు, గృహాధారిత ఉపాధికి ప్రభుత్వం ప్రోత్సాహం అందింది. ఆదివాసీ మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తున్నాం. స్త్రీనిధి మహిళల కోసం మహిళల ఆధ్వర్యంలో నడిచే సంస్థ. స్త్రీనిధిని కాపాడుకోవాలి. ఉద్యోగ అనుకూల ప్రభుత్వం మా ప్రభుత్వం. స్త్రీ నిధి ఏర్పాటులో, దాన్ని విజయవంతం చేయడంలో కృషిచేసిన విద్యాసాగర్ రెడ్డికి అభినందనలు. నూతన నాయకత్వంలో ఈ సంస్థ మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నానని మంత్రి సీతక్క వెల్లడించారు.

# జూన్ 25 నుంచి సర్ ప్రక్రియ

(మొదటి పేజీ తరువాయి)



అభ్యంతరాలను స్వీకరిస్తామని చెప్పారు. పుట్టిన తేదీ ఆధారంగా పత్రాల సమర్పణకు నిబంధనలు వర్తిస్తాయన్నారు. 1987 జూలై 1కు ముందు పుట్టిన వారికి ఒకే పత్రం సరిపోతుందని.. 1987 - 2004 మధ్య పుట్టిన వారికి తల్లిదండ్రుల వివరాలు కూడా తప్పనిసరి అని చెప్పారు.

2004 తర్వాత జన్మించిన వారికి తల్లిదండ్రుల పత్రాలు తప్పనిసరన్నారు. 200 2లో రాష్ట్రంలో సర్ చేశారని సీఈవో తెలిపారు. 18 సం.రాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండా లన్నదే ఎస్ఐఆర్ ఉద్దేశమన్నారు. రాష్ట్రంలో 3.45 కోట్ల ఓటర్లు, 35 వేల పోలింగ్ స్టేషన్లు ఉన్నాయ న్నా రు. పొలిటికల్ పార్టీలకు కూడా దీనిపై సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎన్యుమరేషన్ తర్వాత డ్రాఫ్ట్ విడుదల చేస్తామని.. అందులో చూసుకొని ఓటర్లు మార్పు, చేర్పులు చేసుకోవచ్చని సీఈవో సుందర్శన్ రెడ్డి వెల్లడించారు.

జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే, జూలై 31న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదల ఉంటుందని అన్నారు. జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుంది. అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితా విడుదల విడుదల చేస్తారు.

# నెదర్లాండ్స్ పర్యటనలో ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉందని చెప్పారు. దేశంలో ప్రస్తుతం నెలకు 20 బిలియన్ డాలర్ల డిజిటల్ ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయని తెలిపారు. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవని.. ప్రస్తుతం అవి 100కు చేరాయన్నారు. సెమీకండక్టర్ల అంశం లోనూ భారత్ ముందడుగు వేసిందని.. ఆ దిశగా పనులు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నారు. నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. ది హేగ్ నగరంలో ప్రవాస భారతీయులను కలిశారు. వారితో మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐలపై ప్రశంసలు కురిపించారు. లక్ష్యాలను అధిగమించి వారు పని చేస్తున్నారని కొనియాడారు. సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రధానికి ఘనస్వాగతం లభించింది. ప్రవాస భారతీయులతో కరచాలనం, మాటామంతీ నిర్వహించారు. నెదర్లాండ్స్ నాయకత్వంతో ఎప్పుడు మాట్లాడినా ప్రవాస భారతీయులను ఎంతో ప్రశంసించేవారని ప్రధాని గుర్తు చేసుకున్నారు. హేగ్ నగరం భారతీయ స్నేహానికి సజీవ చిహ్నంగా మారిందన్నారు. కాలం మారినా.. భారతీయ సంస్కృతి మారలేదని కొనియాడారు. ఈ సందర్భంగా ఈయూ దేశాలనుద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ చెల్లింపుల్లో భారత్ అగ్రస్థానంలో ఉంది. నెలకు 20 బిలియన్ డాలర్ల విలువైన డిజిటల్ చెల్లింపులు జరుగుతున్నాయి. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవి. ఇప్పుడు 100కిపైగా ఉన్నాయి. భారత్‌లో సెమీ కండక్టర్ ప్లాంట్ల పనులు జరుగుతున్నాయి. మేడిన్ ఇండియా చిప్‌లు తయారవు తున్నాయి. ఏఐ సమ్మిట్, జీ20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించగలిగాం. భారత్‌లో 90 కోట్ల మంది ఓటర్లుగా నమోదయ్యారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో 64 కోట్ల మంది ఓటు వేశారు.

ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. 'ఇంతటి ప్రేమ, ఉత్సాహాన్ని చూసి నెదర్లాండ్స్‌లో ఉన్నానన్న సంగతి ఒక్క క్షణం మర్చిపోయాను. భారతదేశంలోనే ఓ ఉత్సవానికి హాజరైనట్లు అనిపించింది. భారత స్నేహానికి ది హేగ్ సజీవ చిహ్నంగా మారిందని అనిపి స్తోంది. నేను నెదర్లాండ్స్ నాయకత్వంతో మాట్లాడిన ప్రతిసారీ వారు ప్రవాస భారతీయులను ప్రశంసిస్తూనే ఉంటారు. నెదర్లాండ్స్ సమాజానికి, ఆర్థిక వ్యవస్థకు మీరు చేసిన సేవకు ప్రతి భారతీయుడు గర్వపడుతు న్నాడు. మీ పూర్వీకులు ఇక్కడికి వచ్చినప్పుడు ఎన్నో విషయాలను వదిలేశారు. కానీ కొన్ని విషయాలు ఎల్లప్పుడూ వారితోనే ఉండిపోయాయి. భారతదేశ మట్టి పరిమళం, పండుగల జ్ఞాపకాలు, భక్తి గీతాల రాగాలు, పూర్వీకులు అందించిన విలువలు వారితోనే ఉన్నాయి. కాలక్రమేణా ఎన్నో సంస్కృతులు కనుమరుగయ్యాయనే వాస్తవానికి మానవ చరిత్రే సాక్ష్యం. కానీ భారతదేశ విభిన్న సంస్కృతి ఇప్పటికీ మన ప్రజల హృదయాల్లో బలంగా ఉంది. తరాలు మారాయి, దేశాలు మారాయి, పరిసరాలు మారాయి, కానీ కుటుంబ విలువలు, మనం ఒక సమూహానికి చెందినవారమనే భావన ఎన్నడూ మారలేదు. సరిగ్గా 12 ఏళ్ల క్రితం ఇదే రోజున, 2014 మే 16న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. దశాబ్దాల తర్వాత భారతదేశంలో సంపూర్ణ మెజారిటీతో స్థిరమైన ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుంచి కోట్లాది మంది భారతీయుల నమ్మకం నన్ను ఆగనివ్వదు, అలసిపోనివ్వదు' అని చెప్పుకొచ్చారు.

# 20న రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్

(మొదటి పేజీ తరువాయి)

కంపెనీలకు వ్యతిరేకంగా ఈ సమ్మె జరుగుతోంది. సరైన పరీక్షలు చేయకుండానే ఆన్‌లైన్ ఎలాట్‌ఫామ్‌లలో మందులు అమ్ముతున్నారని, ఇది రోగుల భద్రతకు పెద్ద ముప్పుగా పరిణమించవచ్చని ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ చెబుతోంది. అనేక ఈ-ఫార్మసీ వెబ్‌సైట్లు సరైన వైద్య ధృవీకరణ లేకుండా మందులను పంపిణీ చేస్తున్నాయని ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ ఆరోపిస్తున్నాయి. పాత ప్రిస్క్రిప్షన్‌లను తరచుగా తిరిగి వాడుతున్నారు, ఇప్పుడు, ఏఐ సాంకేతికతతో, మందులను కొనుగోలు చేయడానికి నకిలీ ప్రిస్క్రిప్షన్‌లను సృష్టించవచ్చు. ఇది యాంటీబయాటిక్‌ల దుర్వినియోగం, వ్యసనపరులైన మందుల దుర్వినియోగంలో వేగవంతమైన పెరుగుదలకు దారితీయవచ్చు, ఇది భవిష్యత్తులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు కారణం కావచ్చు. అంతేకాకుండా, ఆన్‌లైన్ ఎలాట్‌ఫారమ్‌లలో మందులను భారీ తగ్గింపులకు అమ్మడం చిన్న దుకాణదారుల వ్యాపారాలను తీవ్రంగా దెబ్బతీస్తోంది. స్థానిక వైద్య దుకాణాలపై ప్రజలు ఆధారపడే గ్రామాలు, చిన్న పట్టణాలలో ఈ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, అనేక చిన్న మందుల దుకాణాలు మూతపడవచ్చని, దీనివల్ల మందుల లభ్యతపై ప్రభావం పడుతుందని ఏఐఓసీడీ పేర్కొంది.

# బుల్లెట్ బండి ఎక్కిన చంద్రబాబు




**తొలి అక్షరం/శ్రీకాకుళం,మే 16:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకాకుళం జిల్లా నర్సన్నపేటలో పర్యటించారు. 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజావేదిక సమీపంలోని స్టాళ్లను సీఎం చంద్రబాబు పరిశీలించారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో 'స్వర ఆర్ట్ గ్యాలరీ'లో గిరిజనులు ప్రత్యేకంగా రూపొందించిన ఓవర్‌కోట్‌ను ఆయన కొనుగోలు చేసి ధరించారు. అనంతరం శ్రీకాకుళం జిల్లాలో పోలీసులు ఏర్పాటు చేసిన 'హెల్మెట్ బ్యాంక్'ను సందర్శించారు. పోలీసులను అభినందించిన సీఎం హెల్మెట్ ధరించి బుల్లెట్ వాహనం ఎక్కారు. ఆయన వెంట కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు ఉన్నారు.

# నా వ్యాఖ్యలను వక్రీకరించారు.. భారత యువతను చూసి గర్విస్తున్నా : సీజేఐ సూర్యకాంత్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే 16:** కొందరిని తాను పరాన్నజీవులుగాలేదా బొద్దింకలుగా పోల్చిన వివాదంపై భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ స్పందించారు. ఒక కేసు విచారణ సందర్భంగా తాను మౌఖికంగా చేసిన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని చెప్పారు. నకిలీ సర్టిఫికెట్‌లు, బోగస్ డిగ్రీలతో మీడియాలోకి, న్యాయవ్యవస్థలోకి, ఇతర వృత్తుల్లోకి ప్రవేశించేవారిని ఉద్దేశిస్తూ తాను ఈ వ్యాఖ్యలు చేశానని అన్నారు. అలాంటి వారే మీడియా (వీవఽఋ), సోషల్ మీడియాతోపాటు ఇతర రంగాల్లోకి చొరబడ్డారని అన్నానని చెప్పారు. అలాంటి వారినే తాను పరాన్నజీవులుగా పేర్కొన్నట్లు తెలిపారు.కానీ మీడియాలో కొందరు తన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆవేదన సీజేఐ ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. భారతీయ యువతపట్ల తాను ఎంతో గర్వపడుతున్నానని పేర్కొన్నారు. శుక్రవారం ఓ కేసు విచారణ సందర్భంగా మౌఖికంగా చేసిన వ్యాఖ్యలను మీడియాలోని ఒక వర్గం వక్రీకరించిన తీరును చదివి తాను ఆవేదన చెందానని చెప్పారు. మన దేశ యువతను విమర్శించానని చెప్పడం పూర్తిగా నిరాధారమని అన్నారు. మన దేశ యువతను చూసి తాను ఎంతో గర్వపడుతున్నానని పేర్కొన్నారు. తనపట్ల భారత యువతకు గౌరవ మర్యాదలు ఉన్నాయని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని అన్నారు. యువతను దేశాభివృద్ధికి మూలస్తంభాలుగానే చూస్తానని సూర్యకాంత్ తెలిపారు.

# పోలీసులకు లొంగిపోయిన భగీరథ

(మొదటి పేజీ తరువాయి)

అప్పగించినట్లు ఆయన తెలిపారు. చట్టం ముందు అందరూ సమానమే.. చట్టానికి అందరూ లోబడి ఉండాల్సిందే అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ..'నా కుమారుడు భగీరథ్‌పై పోక్సో కేసు ఆరోపణలు వచ్చాయి. చట్టాలపై ఉన్న గౌరవంతో అడ్వకేట్ల ద్వారా పోలీసుల విచారణకు అప్పగించాను. నేను ఇంతకు ముందే చెప్పా.. చట్టం ముందు నా బిడ్డ అయినా, సామాన్యుడైనా సమానమే. అందరం చట్టాలకి లోబడి ఉండాల్సిందే. మా అబ్బాయి ఏ తప్పూ చేయలేదని పదేపదే చెబుతున్నాడు. వాస్తవానికి ఫిర్యాదు రాగానే స్టేషన్‌లో అప్పగిద్దామని అనుకున్నా. లాయర్లను సంప్రదించి మా వద్ద ఉన్న ఆధారాలను నా కుమారుడు వారి ముందుంచాడు. వాటిని చూసి కేసు కొట్టేస్తారని.. బెయిల్ తప్పకుండా వస్తుందని లాయర్లు చెప్పారు. అందుకే కొంత జాప్యం జరిగింది. ఈరోజు కూడా బెయిల్ వస్తుందనే లాయర్లు చెబుతున్నారు. అయితే ఇంకా జాప్యం చేయడం సరికాదని అనుకున్నా. ఆ ఉద్దేశంతో మా అబ్బాయిని తీసుకొచ్చి లాయర్ల ద్వారా విచారణ కోసం అప్పగించాను. న్యాయ వ్యవస్థపై సంపూర్ణమైన నమ్మకం ఉంది. సోమవారం నాడు కోర్టు ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నప్పటికీ.. న్యాయ వ్యవస్థపై ఉన్న గౌరవంతో ఇంకా ఆలస్యం కావొద్దని విచారణకు అప్పగించా' అని తెలిపారు. అయితే పోలీసుల కథనం మరోలా ఉంది. నార్సింగ్ పోలీస్ అకాడమీ సమీపంలో భగీరథను అదుపులోకి తీసుకున్నామని చెబుతున్నారు. అక్కడి నుంచి అతడిని పేటబషీరాబాద్ స్టేషన్‌కు తరలించామని డిసిపి రమేశ్ రెడ్డి వెల్లడించారు.

# ఐసిసి టెర్రరిస్ట్ అబూ బిలాల్ అల్ మినుకీ హతం

**తొలి అక్షరం/వాషింగ్టన్,మే 16:** ఉగ్రసంస్థ ఐసిస్‌కు చెందిన మరో మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టును మట్టుపెట్టామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ప్రకటించారు. నైజీరియా దళాలతో కలిసి అమెరికా దళాలు ఐసిస్ టెర్రరిస్టు అబూ బిలాల్ అల్ మినుకీని అంతం చేశాయని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఐసిస్ కార్యకలాపాలను పర్యవేక్షించే అతడు సంస్థలో నెం.2 నాయకుడిగా ఉండేవాడని ట్రంప్ చెప్పారు.ఆఫ్రికాలో దాక్కుంటే తనను ఎవరు ఏమీ చేయలేరని అతడు భావించాడని అన్నారు. కానీ అతడి సమాచారం తమకు నిత్యం అందుతూనే ఉందన్న విషయాన్ని మాత్రం పసిగట్టలేకపోయాడని ఎద్దేవా చేశారు. ఆఫ్రికా ప్రజలకు అతడి పీడ విరగడయ్యిందని కూడా ట్రంప్ వ్యాఖ్యానించారు. అతడి ఉగ్రనీడ తొలగిపోయిందని చెప్పారు. అబూ బిలాల్ అంతంతో ఐసిస్ గ్లోబల్ కార్యకలాపాలకు కూడా పెద్ద దెబ్బతగిలిందని చెప్పారు. ఈ మిషన్‌లో అమెరికా దళాలకు సహకరించిన నైజీరియా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అమెరికా, నైజీరియా సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించాయి. అతడి మృతితో ప్రపంచవ్యాప్తంగా ఐసిస్ కార్యకలాపాలు మరింత బలహీనమవుతాయని ట్రూత్‌లో ట్రంప్ పోస్టు పెట్టారు. నా ఆదేశాల మేరకు అమెరికా బలగాలు, నైజీరియా భద్రతా బలగాలు ఐసిస్ అగ్ర కమాండర్ అబు-బిలాల్ అల్-మినూకిని మట్టుబెట్టాయి. ఐసిస్‌లో రెండో అత్యున్నత హోదాలో ఉన్న మినూకి ఆఫ్రికాలో దాక్కోగలనని భావించాడు. కానీ మా గూఢచార వర్గాలు అక్కడా ఉన్నాయనే విషయం తెలుసుకోలేక పోయాడు. ఇక అతడు ఆఫ్రికా ప్రజలను భయభ్రాంతులకు గురిచేయలేడు. అమెరికన్లు లక్ష్యంగా ఆపరేషన్లకు ప్లాన్ చేయడంలో సహకరించలేడు. అమెరికాతో కలిసి పనిచేసిన నైజీరియా ప్రభుత్వానికి థాంక్స్' అని ట్రంప్ రాసుకొచ్చారు. నైజీరియాలో జన్మించిన మినూకి ఇస్లామిక్ స్టేట్ వెస్ట్ ఆఫ్రికా ప్రావిన్స్ సీనియర్ కమాండర్. ఇస్లామిక్ స్టేట్ తరఫున టెర్రర్ సెల్స్‌కు సూచనలు ఇవ్వడం, అంతర్జాతీయ నిధులను దారి మళ్లించడం వంటి కార్యకలాపాల్లో పాల్గొనేవాడు. ఆ ఆరోపణలతో 2023లో అమెరికా అతడిని ఉగ్రవాదిగా గుర్తించింది.

# నీట్ పేపర్ లీక్ వ్యవహారం ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నాపత్రాల లీకేజీతో 22 లక్షల మంది నీట్ విద్యార్థులు నష్టపోయారని, అయినప్పటికీ ప్రధాని దీనిపై పెదవి విప్పడం లేదని విమర్శించారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను తక్షణం తొలగిస్తారా? స్వయంగా ప్రధానమంత్రే ఇందుకు బాధ్యత వహిస్తారా? అని ప్రశ్నించారు. 'మోదీ జీ... ధర్మేంద్ర ప్రధాన్‌ను ఇప్పుడే తొలగించండి' అని ఆ ట్వీట్‌లో రాహుల్ పేర్కొన్నారు. వైద్యకళాశాలల్లో అడ్మిషన్ల కోసం మే 3న నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ-కమ్-ఎంట్రన్స్ పరీక్షలో అవకతవకలు వెలుగుచూడటంతో దీనిని రద్దు చేశారు. దీంతో దేశంలోని నలుమూలల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. జూన్ 21 తిరిగి పరీక్షలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై రాహుల్ విమర్శలు గుప్పిస్తూ, నీట్ పరీక్షల కోసం రెండేళ్ల పాటు 22 లక్షల మంది విద్యార్థులు రేయింబవళ్లూ కష్టపడ్డారని, వారి కఠోర శ్రమ బూడిదలో పోసిన పన్నీరయిందని అన్నారు. పరీక్షలకు రెండ్రోజుల ముందే నీట్ పేపర్ వాట్సాప్‌లో డిస్టిబ్యూట్ అయిన విషయం యావద్దేశానికి తెలుసునని చెప్పారు. దీనితో తనకెలాంటి సంబంధం లేదని ధర్మేంద్ర ప్రధాన్ చెబుతున్నారని అన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

(మొదటి పేజీ తరువాయి)

కలసి శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతలో క్రీడా స్ఫూర్తి, దేహదారుఢ్యం, సామాజిక చైతన్యం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకై ఈ కార్యక్రమాలను చేపట్టినట్టు తెలిపారు. అదేవిధంగా పర్యాటక ప్రాంతాలపై ప్రజల్లో పెద్ద ఎత్తున చైతన్యం కల్పించాలని, పర్యాటక ప్రాంతాలను ప్రజలు సందర్శించేలా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రధానంగా స్పోర్ట్స్ కార్యక్రమాలను రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో నిర్వహించాలన్నారు. ప్రతీ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, యువజన సంఘాలను భాగస్వామ్యం చేయాలన్నారు. 18న నిర్వహించే 'ఫిట్- తెలంగాణా థీమ్ తో రాష్ట్ర , జిల్లా కేంద్రాలలో 5ఐ రన్, అదే విధంగా అన్ని మండల కేంద్రాలలో వ్యాకథాన్, యోగ తదితర కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. తెలంగాణలో పర్యాటక రంగానికి ఉన్న అపారమైన అవకాశాలను ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఈ వారోత్సవాలు దోహదపడతాయని, దీనిలో భాగంగా ఈ వారం రోజులు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని అన్ని మ్యూజియంలలో ఉచిత ప్రవేశం కల్పించనున్నట్టు వెల్లడించారు. అదేవిధంగా జిల్లాల్లో కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్లపై కూడా జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోళ్లలో ఎక్కడ జాప్యం లేకుండా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

# పెట్రో ధరల పెంపు.. ప్రజల నెత్తిన పిడుగు

(మొదటి పేజీ తరువాయి)

విరుచుకుపడ్డారు. ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని ఘనంగా ప్రకటించుకుంటున్న మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఎలా సమర్థించుకుంటుందని రేవంత్ ప్రశ్నించారు. ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత ఎన్నికలకు ముందు మోదీ ప్రభుత్వం 'పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచం' అని పదే పదే ప్రకటించిందని గుర్తుచేశారు. ఫలితాలు వచ్చి పది రోజులు కూడా గడవకముందే రూ.3 కు పైగా ధరలు పెంచడం ప్రజల నమ్మకాన్ని వంచించడమే అని అన్నారు. కేవలం ఓట్ల కోసం, ఎన్నికల్లో విజయం కోసం మోదీ అబద్దాలు చెబుతారని ప్రజలు భావిస్తున్నారని... ఇది విశ్వాస ఘాతుకం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# జనగణన పేరుతో సైబర్ మోసాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**తొలి అక్షరం/నెక్కొండ మే 16:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి దేశవ్యాప్తంగా జనగణన ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో సైబర్ మోసగాళ్లు కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తాసిల్దార్ వేముల రాజకుమార్ , ఎస్సై మహేందర్, ఏఎస్ఓ హనుమంతు, లు హెచ్చరిస్తున్నారు. జనగణన పేరుతో ఫేక్ లికులు పంపించడం, క్యూఆర్ కోడ్లు స్కాన్ చేయమని కోరడం, ఓటిపిలు అడగడం వంటి ఘటనలు రాష్ట్రంలో పలుచోట్ల పెరుగుతున్నాయని అసలు జనగణన అధికారులు ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యుల సాధారణ వివరాలు మాత్రమే సేకరిస్తారని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీ లు, బ్యాంక్ ఖాతా వివరాలు లేదా క్యూఆర్ కోడ్ స్కాన్ చేయమని అడగరని వారు స్పష్టం చేస్తున్నారు.ప్రజలు అపరిచిత లింకులు ఓపెన్ చేయకుండా, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ పంచుకోకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద కాల్స్ లేదా మెసేజ్‌లు వస్తే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 కు ఫిర్యాదు చేయాలని కోరుతున్నారు."అప్రమత్తతే సైబర్ మోసాలకు అసలైన రక్షణ" వారు పేర్కొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలి

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మే 16:** కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్ పెట్రోల్ వంట గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి విజయ్ సారధి డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర బిజెపి సర్కార్ నరేంద్ర మోడీ పెంచిన పెట్రోల్ ,డీజిల్ ,గ్యాస్, నిత్యవసర వస్తువుల ధరలను పూర్తిగా తగ్గించాలని డిమాండ్ చేస్తూ స్థానిక అంబేద్కర్ విగ్రహం సెంటర్ నుండి శ్రీనివాస సెంటర్ నెహ్రూ సెంటర్ ఇందిరాగాంధీ సెంటర్ మీదుగా పెద్ద పెట్టున నరేంద్ర మోడీ బిజెపి సర్కార్కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బైకులకు తాళ్లు కట్టి లాగుతూ, రిక్షాలపై గ్యాస్ బండలు, బైకులు పెట్టి వినుత్నశీగా ర్యాలీ చేసుకుంటూ తాహశీల్దార్ కార్యాలయం వరకు చేరుకొని నిరసన ఆందోళన చేపట్టారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్న జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ప్రజలకు మోసపూరితమైన మాటలు వాగ్దానాలు చేసి, ఎన్నికలు అయిపోగానే పెట్రోల్, డీజిల్ ,గ్యాస్, నిత్యవసర వస్తువులపై ధరలు పెంచడం పై బిజెపి పార్టీ నిజస్వరూపం బయటపడిందని, ఇంకా ఎన్నాళ్లు ప్రజలను మోసం చేస్తారని విమర్శించారు. కులాల మధ్య మతాల మధ్య ఘర్షణలు పెట్టిస్తూ ఎన్నికల పబ్బం గడుపుకునే కేంద్ర బిజెపి సర్కార్ నరేంద్ర మోడీ, సామాన్య ప్రజలకు భారం అవుతుందని తెలిసి ధరలను పెంచడం సిగ్గుచేటు అన్నారు. ప్రపంచంతో





భారతదేశం పోటీ పడుతుందని చెప్పినటువంటి మోడీ, కరోనా సమయంలో లాగా ఉద్యోగులు హోం వర్క్ చేయాలని పిలుపునివ్వడం భారతదేశం ముందుకు పోతున్నట్టా లేక వెనక పడుతున్నట్టు సమాధానం చెప్పాలి ప్రజలకు అన్నారు. బిజెపి పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి వేస్తూ, కార్పొరేట్ శక్తులకు అనుకూలమైనటువంటి చట్టాలను చేస్తూ, దేశ ప్రజలపై సవతి తల్లి ప్రేమ చూపించడం సరైంది కాదన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరించే విధానాల వల్ల దేశ రైతాంగం, ప్రజలు సంతోషంగా లేరని ఎద్దేవా చేశారు. ఈ ధరలు పెంచడం వల్ల నిరుద్యోగ యువతీ, యువకులు ఉపాధి కోసం నడుపుకునే వాహనాల్లో పెట్రోల్, డీజిల్ గ్యాస్, పోయేలేక కుటుంబాన్ని పోషించలేక వీధిన పడే ప్రమాదాలు వచ్చాయని దీనికి కారణం బిజెపి ప్రభుత్వం అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ సారధి రెడ్డి, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శిలు రేషపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు కట్లోజు పాండురంగ చారి, మామిండ్ల సాంబలక్ష్మి ప్రజానాట్యమండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి కేతరాజు ఉప్పలయ్య, నాయకులు వెలుగు శ్రావణ్, ఎండి ఫాతిమా, కేదాస్ రమేష్ ఎండి మహమ్మద్, ఆబోతు అశోక్, వంకాయలపాటి చిరంజీవి, కూరాకుల పాల్ అజ్మీర వేణు, బానోతు లింగ్యానాయక్, జలగం ప్రవీణ్, ఎర్రోజు పద్మ,తండా శ్రీనాథ్, రఫీ, బల్లెం శ్రీకాంత్, ఆలేటి మహేష్ ,గారె రవిచంద్రబోస్, గాదెం శ్యాంప్రసాద్, మెతుకు కుమార్, నీలం వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, వీరన్న ,సోమయ్య ఐలయ్య, బోళ్ల భద్రయ్య, దాసు, ఉప్పలయ్య ,రాగం మల్లయ్య, మంద రవి, కొమ్ము యాకయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

- పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయి కృష్ణ



**తొలి అక్షరం/నెక్కొండ మే 16:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ నెక్కొండ పట్టణానికి చెందిన నాగపోగుల వరున్ లబ్ధిదారుడుకి ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ ) చెక్కును పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన లబ్ధిదారునికి 57 వేల విలువైన చెక్కులను అందజేశారు. ప్రజలు ఆర్థిక ఇబ్బందుల సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తూ అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని చూ చించారు ఈకార్యక్రమంలో పాల్గొన్నవారు అంబేద్కర్ యువజన సంఘము అధ్యక్షులు ఈదునూరి శివాజీ ఈదునూరి బిక్షపతి ఈదునూరి సురేష్ సన్నీ నాగపోగుల సుందర్. తదితరులు పాల్గొన్నారు.

# డెంగీ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి: డీఎంహెచ్వో రవి రాథోడ్

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మే 16:** డెంగీ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యశాఖ అధికారి వైద్యులు రవి రాథోడ్ సూచించారు. జాతీయ డెంగీ నిర్మూలన దినోత్సవంను పురస్కరించుకొని శనివారం ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీ ని జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి ప్రజారోగ్యానికి పెను సమస్యగా మారిందని ప్రజలు, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్తలు కలిసికట్టుగా కృషిచేస్తేనే నియంత్రించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నుండి నెహ్రూ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి మాట్లాడుతూ ఇది మానవ ప్రేరేపిత వ్యాధి అని దోమల వృద్ధికి అనుకూల మైన పరిస్థితులను మనుషులే సృష్టిస్తున్నారని అందువల్ల డెంగీ పీడ వదిలిపోవాలంటే దోమల నియంత్రణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, దోమలు వృద్ధి చెందకూడదంటే ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు వంటివి ఇంటి చుట్టుపక్కల ఉండకూడదని,



ఇంట్లో దోమలు కుట్టకుండా పొడుగు చేతుల చొక్కాలు, ప్యాంట్లు ధరించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.ఇలాంటి జాగ్రత్తలపై క్షేత్ర స్థాయిలో పనిచేసే వైద్య సిబ్బంది వాడవాడలా విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.డెంగీ వ్యాధికి ఇప్పటివరకు కచ్చితమైన ఔషధం, టీకా అందుబాటులో లేవని డెంగీ సోకిన వారిని కుట్టిన దోమలు, ఇతరులను కాటు వేసినప్పుడు ఈ వ్యాధి మరొకరికి వ్యాప్తి చెందే అవకాశం ఉందని, అందువల్ల డెంగీ బారిన పడినవారు తప్పనిసరిగా దోమతెరల్లోనే నిద్రించాలని, డెంగీ వ్యాధి సోకిన 60శాతం వ్యక్తుల్లో ఎలాంటి లక్షణాలు కనిపించవని ఇలాంటి వారి ద్వారా వ్యాధి ఇతరులకు వ్యాపించే అవకాశం ఉందని అందువల్ల డెంగీ విజృంభించిన ప్రాంతాల్లో విస్తృతంగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కీటక జనిత వ్యాధుల నియంత్రణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధీర్ రెడ్డి మాట్లాడుతూ డెంగీ నివారణ, నియంత్రణలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం ఏడేళ్ల క్రితం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించిందని, ఈ క్రమంలోనే ఏటా మే 16ను జాతీయ డెంగీ నిర్మూలన దినోత్సవంగా జరుపుకోవాలని ఈ సంవత్సరశీ నినాధం " యునైట్ ఆక్ట్ ఎలిమినేట్ " గా నిర్ణయించిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, డిపిఎంఓ వాల్య, ఆరోగ్య విద్యా బోధకులు పురుషోత్తం , సబ్ యూనిట్ ఆఫీసర్ గోపిచంద్, ఎంపిహెచ్ఈఓ తోట శ్రీనివాస్, హెల్త్ సుపెర్వైజర్ ఫహీముద్దీన్, కౌన్సిలర్ రమేశ్ మహబూబాబాద్ పట్టణ ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎం లు , హెల్త్ అసిస్టెంట్ లు ఆశ కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం

- నెక్కొండ కిసాన్ సెల్ అధ్యక్షులు గై లక్ష్మణ్




**తొలి అక్షరం/నెక్కొండ మే 16:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం, టిపిసిసి మెంబర్ సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి మండల పార్టీ అధ్యక్షులు లావుడ్య తిరుమల్ చౌహాన్ సహకారంతో నెక్కొండ కిసాన్ సెల్ అధ్యక్షులు గై లక్ష్మణ్ , గ్రామ పార్టీ అధ్యక్షులు బాదావత్ భీమన్న, గ్రామ పార్టీ సీనియర్ నాయకులు మరియు మూడవ వార్డ్ నెంబర్ బొడ్డుపల్లి యాదగిరి , ఐలయ్య చేతుల మీదుగా గ్రామానికి చెందిన బండారి రాజు 42,500 , వేణు చారి 31000 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి ( సి ఎం ఆర్ ఎఫ్ ) చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రజలు ఆర్థిక ఇబ్బందుల సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తూ అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాయకులు సూచించారు.

# సమాజానికి దిశానిర్దేశం చేసేది జర్నలిస్టులే

- వర్కింగ్ జర్నలిస్టులకు అండగా ఉంటా...
- వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- జర్నలిస్టుల సంక్షేమానికి నా వంతు కృషి
- ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరేలా చూస్తా
- ఘనంగా జరిగిన టియుడబ్ల్యూజే (ఐజేయూ) హనుమకొండ జిల్లా మహాసభ



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),మే16:** సమాజంలో ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తెస్తూ ప్రజాస్వామ్యంలో కీలక పాత్ర పోషిస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన టియుడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా మహాసభకు ఆయన కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డితో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. హనుమకొండ జిల్లా జర్నలిస్టులకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు,ఆరోగ్య భద్రత,ఇండ్ల స్థలాలు,అక్రిడిటేషన్ల ప్రక్రియ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు.స్థానిక జర్నలిస్టుల సమస్యలను ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి



దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతుగా శాయశక్తులా కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహాసభ ప్రారంభానికి ముందు విధి నిర్వహణలో పలు కారణాల వల్ల మరణించిన జర్నలిస్టుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రతినిధులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించి ఘనంగా సంతాపం ప్రకటించారు.జర్నలిస్టుల సమస్యల పట్ల సానుకూలంగా స్పంది స్తూ, తమకు ఎల్లవేళలా అండ గా నిలుస్తున్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని టియు డబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా నాయకత్వం శాలువా తో ఘనంగా సన్మానించి కృతజ్ఞ తలు తెలియజేసింది. ఈ మహాసభలో హనుమకొండ జిల్లాకు చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, వివిధ మీడియా సంస్థల ప్రతినిధులు,యూనియన్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణా రాష్ట్ర ఉద్యమకారుల కృతజ్ఞతలు

- మండల అధ్యక్షులు కొత్త సంపత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మే 16:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల తెలంగాణా ఉద్యమకారుల సమావేశం స్థానిక విశ్రాంతి భవనంలో మండల అధ్యక్షులు కొత్త. సంపత్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల. రేవంత్ రెడ్డి తెలంగాణా ఉద్యమకారులను గుర్తించడం కోసం జి. ఓ నంబర్ 679 ని జారీ చేయడం చాలా సంతోషకారం. అధ్యక్షులు గా కేశవరావు. సభ్యులు గా పొన్నం. ప్రభాకర్. ఏం. కోదండ రామ్.అద్దంకి. దయాకర్. రాములు నాయక్.మోతె. శోభన్ రెడ్డి ని నియమించినందుకు తెలంగాణా ఉద్యమకారులకు న్యాయం జరుగుతుంది. కొంత బడ్జెట్ వీరికి కేటాయించాలి. గుర్తింపు కార్డులు ఇవ్వాలి. స్వయం ఉపాధి కి రుణాలు ఇవ్వాలి. అని కోరడం జరిగింది.ఈ కార్యక్రమం అధ్యక్షులు కొత్త. సంపత్ రెడ్డి. జిల్లా ఉపాధ్యక్షులు. అల్లి. యాదగిరి. జిల్లా నాయకులు. పరకాల. బిక్షపతి.కందిక. వెంకన్న.మాదాసు. యాకయ్య. కోరుకొండ. యాకయ్య తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవాన్ని హాజరైన నెక్కొండ మండల గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు



తొలి అక్షరం/నెక్కొండ మే 16:వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నక్కల గుట్ట తండ గ్రామ సర్పంచ్ భానోత్ రవీందర్ నాయక్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లును ప్రారంభోత్సవానికి హాజరై వారి కుటుంబ సభ్యులను శుభాకాంక్షలు తెలిపిన వివిధ గ్రామపంచాయతీ సర్పంచులు బంజరపల్లి సర్పంచ్ రమేష్ రాథోడ్, రవికుమార్ నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ , కునుశోతు శ్రీను నాయక్ చెరువు ముందరి తండా గ్రామ సర్పంచ్, సూర్య పిట్టకల బోడు తండా సర్పంచ్, సామ్య పత్తిపాక గ్రామ సర్పంచ్, మిట్టు బాజు లావుడియా వాగ్య నాయక్ తండా సర్పంచ్, వినోద్ లోక్ మడపెల్లి తండా సర్పంచ్, విజయ్ హరిచంద్రు తండా గ్రామ సర్పంచ్, గుండ్రపల్లి గ్రామ సర్పంచ్ యాదలక్ష్మి,శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రెండో విడత అభివృద్ధి పనులపై రెవెన్యూ ఇన్చార్జి మంత్రిని కలిసిన నర్సంపేట ఎమ్మెల్యే

- టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



తొలి అక్షరం/నెక్కొండ మే 16: వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండల కేంద్రం నుండి తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణ వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి , రెండో విడత ఇందిరమ్మ ఇల్లు అంశాలపై చర్చించేందుకు కలిసిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవి రెడ్డి వారితోపాటు పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్,నల్లబెల్లి మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ కద్దురి కట్టయ్య, నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## పట్టణ ఎస్హెచ్ఓగా రఘుపతి రెడ్డి






తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మే 16: పట్టణ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా ఎల్ రఘుపతి రెడ్డి నియమితులయ్యారు. శనివారం జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ను జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు.గతంలో పట్టణ ఎస్హెచ్ఓ గా పనిచేసిన గట్ల మహేందర్ రెడ్డి డీఎస్పీగా ప్రమోషన్ పై వెళ్లగా రఘుపతి రెడ్డి పట్టణ ఎస్ హెచ్ ఓ గా నియమితులయ్యారు.

## సమ్మర్ క్యాంప్‌ను పరిశీలిస్తున్న సర్పంచ్

- విద్యార్థులతో పాటు విషయాలు తెలుసుకుంటున్న సర్పంచ్

తొలి అక్షరం/షాద్ నగర్, మే 16: ఫరూక్ నగర్ మండలం. గిరాయ గుట్ట తండా గ్రామ పంచాయతీలో నీ నాగర్ల గడ్డ తండా లో ప్రాథమిక పాఠశాల లో సమ్మర్ క్యాంప్ స్పోకెన్ ఇంగ్లీష్ ప్రారంభించిన విషయం అందరికీ తెలిసిందే అయితే ఈ రోజు ఉదయం 6 : 00 గంటలకే సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్ హాజరై విద్యార్థులతో పాటు తరగతి గది లో కూర్చొని తరగతి గదికి వస్తున్న గిరాయ గుట్ట తండా, నాగార్లగడ్డ తండా విద్యార్థుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుందని అలగే పిల్లలు కూడా బాధ్యత గా సమయ పాలన పాటిస్తున్నారని అలాగే ప్రతి విద్యార్థి యొక్క తల్లితండ్రులు పిల్లలకి సహకరించాలని కోరారు అలాగే సరైన సమయానికి వచ్చి తరగతి గది నిర్వహిస్తున్న స్పోకెన్ ఇంగ్లీష్ టీచర్ శివ సార్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్, స్పోకెన్ ఇంగ్లీష్ టీచర్ శివ సార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# తాళాలు వేసి వెళ్లారో... జిహెచ్ఆర్ కాలనీలో భారీ చోరీ మేరకు ముగ్గురు బాధ్యులు పట్టివేత

**నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపిన షాద్ నగర్ పట్టణ పోలీసులు**

**కేసు చేదనలో కీలక పాత్ర పోషించిన పోలీసు సిబ్బందికి తగిన రివార్డులు....డీసీపీ సిహెచ్ శిరీష**





తొలి అక్షరం/షాద్ నగర్, మే 16: షాద్ నగర్ పోలీస్‌స్టేషన్ క్రైమ్ శాఖ జరిపిన దర్యాప్తు ఆధారంగా వివిధ కాలనీలలో ఇంటి తాళాలు పగులగొట్టి దొంగతనాలు చేసిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. జిహెచ్ఆర్ కాలనీ నివాసి కుక్కలి సురేష్ ఫిర్యాదును పరిశీలించిన పోలీసులు, 07.05.2026 రాత్రి 11 గంటల సమయంలో మేడ్చల్ పరిధి నుంచి హెవీ వాహనంగా వచ్చి షాద్ నగర్‌లో దుండగాలుగా బ్యాక్టరీ అమోదాలు చేయకుండా ఇంటి తాళాలను పగులగొట్టి బంగారు, వెండి ఆభరణాలు మరియు నగదు చోరించారు అని తెలిపారు. విచారణలో రోహిత్ కుమార్, శివం సింగ్, సాగర్ కుమార్ రవిదాస్ అనే ముగ్గురు నిందితుల పేర్లు బయటపడ్డాయి.పోలీస్ వర్గాల ప్రకారం, కొన్నివస్తువులను వారు బస్ స్టాండ్ దగ్గర గుర్తు తెలియని వ్యక్తికి అమ్మారని, ఆ డబ్బును మూడు వార్షికంగా పంచుకుని ఖర్చుచేసుకున్నట్టు తెలిపారు. నిందితుల వద్ద నుంచి 20,000 నగదు, హోండా షైన్ బైక్ (TS`11`ED`8674), రెండు సెల్‌ఫోన్లు, వెండి-బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఫార్చునిస్ట్ కాలనీ, సి.ఎస్.కే రోడ్, మేడ్చల్ వాసి ప్రాంతాల్లో కూడా ఇలాంటి చోరీలకు వారు జాధ్యమవడం పోలీసులు తెలిపారు.షాద్ నగర్ డీసీపీ సిహెచ్ శిరీష, ఫ్యూచర్ సిటీ కమిషనర్ తరుణ్ జోషి పర్యవేక్షణలో కేసు విచారణ జరిగింది. కేసు క్రైమ్ నెంబర్ 387/2026 (సెక్షన్లు 331(4), 305)గా నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోంది. కేసు పరిష్కారంలో కీలక పాత్ర పోషించిన కానిస్టేబుళ్లకు రివార్డు ప్రకటిస్తామని అధికారులు చెప్పారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన లంబడా ఐక్యవేదిక (లైవ్) అధ్యక్షులు

- అజ్మీరా మంగ్య నాయక్ తండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ శివ లాల్ నాయక్





తొలి అక్షరం/నెక్కొండ మే 16: వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని రెడ్లవాడ గ్రామంలోనీ రక్మి తండా లో నూతన వధువు వరులను ఆశీర్వదించిన అజ్మీర్ మంగ్య నాయక్ తండా కాంగ్రెస్ అధ్యక్షుడు మాలోత్ శివలాల్ ఆధ్వర్యంలో పాల్గొన నాయకులు మాలోత్ దేవేందర్ నాయక్ జాదవ్ (లైవ్ )వరంగల్ జిల్లా అధ్యక్షులు , నెహ్రూ ఫీల్డ్ అసిస్టెంట్, బాలాజీ, సిద్దు,నవీన్ శివ, శ్రీనివాస్, వెంకన్న, ప్రవీణ్ వెంకట్రామ్ తండా వసూలు తదితరులు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు సోంటి రెడ్డి రంజిత్ రెడ్డి

- మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి




తొలి అక్షరం/నెక్కొండ మే 16:వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పెద్దకొర్పోల్ గ్రామ వాస్తవ్యులు అంబాల సుగుణ-శ్రీనివాస్ గౌడ్ కుమారుడు రఘువర్మ గౌడ్ -హాసిని ల వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట నియోజకవర్గ టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్, కర్ర చెన్నారెడ్డి, చల్లా శ్రీపాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, పడాల రవి, మెండే వెంకన్న, గై సతీష్ బొడ్డుపల్లి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా పథకాలను పారదర్శకంగా అమలు

- రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో దిశా సమావేశంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





తొలి అక్షరం/షాద్ నగర్, మే 16: డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ కోఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ(దిశా) సమావేశంలో షాద్ నగర్ ఎమ్మెల్యే , ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇవాళ జరిగిన ఈ మీటింగ్ లో చేవెళ్ళ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, కలెక్టర్ నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్మయి, శాసన సభ్యులు కాసిరెడ్డి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో వివిధ శాఖల ద్వారా అమలు అవుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై సమీక్ష నిర్వహించారు. 45 శాఖల పరిధిలో కొనసాగుతున్న కార్యక్రమాల అమలుపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. రాజకీయాలకు అతీతంగా పథకాలను పారదర్శకంగా అమలు చేసి అర్హులైన లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఫోకస్ పెట్టాలని అధికారులకు సూచించారు. జిల్లాలో పుష్కలంగా ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని డెవలప్మెంట్ సాధించాలని అన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఏర్పాటు స్వాగతం



తొలి అక్షరం/రామన్నపేట మే 16:తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఏర్పాటు చేయడాన్ని రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం నాయకులు స్వాగతించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో హామీల అమలులో భాగంగా ఈ కమిటీని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కే. కేశవరావు ను చైర్మన్‌గా, పొన్నం ప్రభాకర్, ప్రొఫెసర్ కొదండరాం, అద్దంకి దయాకర్, ఎస్ రాములు నాయక్, మోతే శోభన్ రెడ్డి సభ్యులుగా నియమించడం ద్వారా ఉద్యమకారుల గుర్తింపుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు చీమ శ్రీనివాస్‌కి మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె చాంద్‌కిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో రామన్నపేట మండల అధ్యక్షులు నోముల శంకర్ ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య రాష్ట్ర నాయకులు రెబ్బాసు రాములు ఉద్యమ నాయకులు రామన్నపేట మాజీ ఉపసర్పంచ్ గంగాపురం ఉద్యమ నాయకులు గొలుసుల ప్రసాద్ యాదాసు లక్ష్మణ్ కైరం కొండ సంతోష్ పెండం రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## అనుమతులు లేకుండా రోడ్లపై ధర్నాలు చేస్తే చర్యలు తప్పవు: ఎస్సై భానోత్ వెంకన్న



తొలి అక్షరం/నర్సింహులపేట మే 16 : నర్సింహులపేట మండలంపెద్దనాగారం స్టేజి వద్ద ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారిపై శనివారం ఉదయం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పెదనాగారం గ్రామానికి చెందిన కొంతమంది భారత్ గ్యాస్ వినియోగదారులు ఖాళీ గ్యాస్ సిలిండర్లతో రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా చేపట్టిన ఈ ఆందోళనతో జాతీయ రహదారిపై కొంతసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న నర్సింహులపేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ప్రజా రవాణాకు అంతరాయం కలిగించడం, పబ్లిక్ న్యూసెన్స్‌కు కారణమవడం నేపథ్యంలో సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు నర్సింహులపేట సబ్ ఇన్స్పెక్టర్ భానోత్ వెంకన్న తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేయడం ప్రజాస్వామ్య హక్కేనని, అయితే చట్టాన్ని ఉల్లంఘిస్తూ రహదారులపై అనుమతులు లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించడం వల్ల సాధారణ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను శాంతియుతంగా, చట్టబద్ధంగా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

# ఇంద్రపాలనగరంలో వడ్లతో బిఆర్ఎస్ రాజకీయం

**మేము వడ్లు పోసుకున్న స్థలం వద్దే ముందు కొనుగోలు చేయాలని పంతం**

**మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి**





**తొలి అక్షరం/రామన్నపేట మే 17:** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం నుండి గ్రామ ప్రాంతంలోని నాయకుల వరకు అందరిదీ ఒకే రకమైన అరాచకం... ప్రభుత్వం ఏ పని చేసిన, ఏ అభివృద్ధి చేసిన అడ్డుకోవడం రాజకీయ చేయడం పరిపాటిగా మారింది అందులో భాగంగానే రామన్నపేట మండలంలోని ఇంద్రపాల నగరంలో కూడా వడ్లతో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజకీయం చేస్తూ గ్రామ రైతులను, అధికారులను గందరగోళంలో పెడుతున్నారని ఆయన ఘాటుగా విమర్శించారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రామన్నపేట మండలంలో అత్యధికంగా వరి సాగు చేసే కొన్ని గ్రామాలలో ఇంద్రపాలనగరం ఒకటి. వరి దిగుబడి కి తగ్గట్టుగానే గ్రామంలో ప్రభుత్వం, అధికారులు ఐకెపి, పిఎసిఎస్ ఆధ్వర్యంలో రెండు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి సాఫీగా కొనుగోలను నిర్వహిస్తున్నారు. ఆ గ్రామ సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు రైతులకు ఇబ్బంది కలగకుండా అధికారులకు సహకరించాల్సింది పోయి ఇబ్బందులు సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. కావాలని ఎమ్మెల్యే వేముల వీరేశమును, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయడానికి వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద రాజకీయ కుట్ర చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న రెండు కొనుగోలు కేంద్రాలలో రైతులు వడ్లు పోయడానికి స్థలం ఉన్నప్పటికీ, కొనుగోలు సాఫీగా సాగుతున్నప్పటికీ సర్పంచ్ అనుయాయులు, బిఆర్ఎస్ నాయకులు మరొకచోట వడ్లు రాశులు పోసి మా వద్దే ముందు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తూ ఇబ్బంది పెడుతున్నారు. రెండు దాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు పూర్తయిన తర్వాత అక్కడ కూడా ధాన్యం కొనుగోలు చేస్తామని చెబుతున్న పట్టించుకోకుండా రాద్ధాంతం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కావాలని ఎమ్మెల్యేను, ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి ధర్నాలు, రాస్తారోకోలు, ఆందోళన నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. రైతులకు మేలు చెయ్యకపోగా బిఆర్ఎస్ నాయకులు రైతులను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన అన్నారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు అరాచకాలు ఇలాగే కొనసాగితే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తగిన బుద్ధి చెబుతామని, ఎమ్మెల్యేను బదనం చేస్తే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# నాగులపల్లిల్లో త్రాగునీటి కొరకు సొంత నిధులతో బోర్ మంజూరు చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**బోరు పనులు ప్రారంభించిన గ్రామ సర్పంచ్ మరియు నాయకులు**

**నీరు సమృద్ధిగా రావడంతో సంతోషం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు**





**తొలి అక్షరం/షాద్ నగర్,మే 16:** ఫరూక్ నగర్ మండలం నాగులపల్లి గ్రామంలో ప్రజల త్రాగునీటి అవసరాల కొరకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని బోరు బావి తవ్వించాలని కోరిన సర్పంచ్ మరియు గ్రామ ప్రజల కోరిక మేరకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన సొంత నిధులతో బోర్ మంజూరు చేసారు. ఈ సందర్భంగా ఈరోజు శనివారం గ్రామ సర్పంచ్,నాయకులు, మరియు ప్రజల చేతుల మీదుగా బోరుబావిని ప్రారంభించడం జరిగింది. గ్రామ ప్రజలకు త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు బోరుబావి తవ్వించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కి సర్పంచ్ మరియు గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. బోరుబావిలో సమృద్ధిగా నీరు రావడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్,పెద్దలు మరియు ప్రజలు మాట్లాడుతూ,త్రాగునీటి కొరత తీర్చేందుకు తీసుకున్న ఈ చర్య ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గారు ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటారని గ్రామస్థులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాగులపల్లి సర్పంచ్ రాధికా అశోక్ రెడ్డి,ఈదులపల్లి సర్పంచ్ సులోచన గణేష్ గౌడ్,ఉపసర్పంచ్ కిరణ్ గౌడ్,నాయకులు జయరాం గౌడ్,వార్డు మెంబర్లు మొగుటం కుమార్,రజిత,లక్ష్మీ నరసింహ, స్వామి,బౌరయ్య, గోపాల్ రెడ్డి నరసింహారెడ్డి నరసింహ నారాయణ సందీప్ రఘురాం రెడ్డి కుమార్ గౌడ్ మహేష్ శ్రీధర్ గోపాల్ రెడ్డి జంగయ్య చంద్రశేఖర్ శ్రీకాంత్ మల్ రెడ్డి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు దక్కిన చారిత్రాత్మక గౌరవం

**- ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెర**

**- తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యుడు మోతే శోభన్ రెడ్డి**

**- కాంగ్రెస్ సర్కార్ నిర్ణయంపై మోతే శోభన్ రెడ్డి హర్షం**

**- రాహుల్ గాంధీ,సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం**

**- జీఓ 679 జారీ చేయడంపై తార్నాకలో సంబరాలు**




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే16:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సాధనలో కీలక పాత్ర పోషించిన తొలి, మలిదశ ఉద్యమకారుల సేవలు, త్యాగాలకు తగిన గౌరవం కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యుడు మోతే శోభన్ రెడ్డి పేర్కొన్నారు. ఉద్యమకారుల సంక్షేమం,గుర్తింపు,గౌరవ పరిరక్షణ కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయడం వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టే చర్య అని ఆయన కొనియాడారు. శనివారం తార్నాక డివిజన్‌లోని తన నివాసంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చిత్రపటాలకు శోభన్ రెడ్డి పాలాభిషేకం నిర్వహించి, వారి నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మోతే శోభన్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వేలాది మంది ఉద్యమకారులు చేసిన త్యాగాలు, పోరాటాలను అధికారికంగా గుర్తించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేయడం అభినందనీయమన్నారు. ఉద్యమ సమయంలో అనేక మంది యువకులు ప్రాణత్యాగాలు చేయగా, మరికొందరు పోలీసు కేసులు,జైలు జీవితం, శారీరక–మానసిక ఇబ్బందులను ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. అలాంటి ఉద్యమకారులకు గుర్తింపు కల్పించాలనే డిమాండ్ ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుని ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు,వారి సేవల ప్రామాణికత నిర్ధారణ, సంక్షేమ చర్యల రూపకల్పన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సాధారణ పరిపాలన శాఖ ద్వారా జీఓ ఆర్టీ నం.679 జారీ చేసిన విషయం తెలిసిందే. ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం నియమించిన ప్రత్యేక కమిటీలో కింది ప్రముఖులు సభ్యులుగా ఉన్నారు. చైర్మన్: డాక్టర్ కె. కేశవరావు (ప్రభుత్వ సలహాదారు) **సభ్యులు:** పొన్నం ప్రభాకర్ (మంత్రి), ప్రొఫెసర్ కోదండరాం (ఎమ్మెల్సీ),అద్దంకి దయాకర్ (ఎమ్మెల్సీ – విప్),ఎస్. రాములు నాయక్ (మాజీ ఎమ్మెల్సీ),మోతే శోభన్ రెడ్డి (ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యుడు). ఉద్యమకారులను గుర్తించేందుకు స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ గౌరవం, సంక్షేమ సదుపాయాలు కల్పించే దిశగా కమిటీ వేగంగా పనిచేస్తుందని మోతే శోభన్ రెడ్డి తెలిపారు. త్వరలోనే సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు ఆయన వెల్లడించారు.

# నాచారం పరిధిలో 'మీ సురక్ష' షురూ

- ఇళ్లల్లో పనిచేసేవారి వివరాల నమోదు తప్పనిసరి
- ఫ్లవర్ ప్లాటినం,గుల్మోహర్ అపార్ట్‌మెంట్‌లలో ప్రారంభం
- త్వరలోనే అన్ని కాలనీలకు విస్తరణ
- సర్వెంట్ థెఫ్ట్‌లు, హౌస్ బ్రేకింగ్‌ల నియంత్రణే లక్ష్యం
- ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి, ఎస్సై పి.రెడ్డి






**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పిసైదులు), మే16:** నివాస ప్రాంతాలలో నేరాల నియంత్రణ, ప్రజల భద్రతే ధ్యేయంగా మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మీ సురక్ష కార్యక్రమాన్ని నాచారం పోలీసులు శనివారం ఘనంగా ప్రారంభించారు. మల్లాపూర్‌లోని మే ఫ్లవర్–1, మే ఫ్లవర్ ప్లాటినం, మే ఫ్లవర్ హైట్స్, తిరుమల మిలీనియం, గుల్మోహర్ అపార్ట్‌మెంట్‌లలో స్థానిక ఇన్‌స్పెక్టర్, ఎస్సై ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో ఈ అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ.. ఇటీవల నివాస ప్రాంతాల్లో గృహ సహాయకుల దొంగతనాలు,ఇళ్ల తాళాలు పగలగొట్టడం,ఒంటరిగా ఉండే మహిళలు,వృద్ధులపై నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. ప్రారంభ దశలో ఈ అపార్ట్‌మెంట్‌లలో మొదలుపెట్టిన ఈ కార్యక్రమాన్ని త్వరలోనే నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలకు విస్తరిస్తామని స్పష్టం చేశారు. **డోర్ టు డోర్ సర్వే.. వీరి వివరాలు తప్పనిసరి:** పోలీస్ సిబ్బంది స్వయంగా కాలనీలు, అపార్ట్‌మెంట్‌లలో డోర్ టు డోర్ సందర్శనలు నిర్వహించి కింది వారి వివరాలను సేకరించి ధృవీకరిస్తారు. గృహ సహాయకులు,వంటవారు, డ్రైవర్లు,వాచ్‌మన్‌లు, కేర్‌టేకర్లు, అద్దెదారులు, ఒంటరిగా నివసించే వృద్ధులు **స్వయంగా నమోదు చేసుకునే అవకాశం:** పోలీసుల సర్వేతో పాటు, ఇళ్ల యజమానులు, పౌరులు స్వయంగా హాక్ఐ అల్ట్రా యాప్ ద్వారా లేదా పోలీసులు అందించిన ప్రత్యేక గూగుల్ లింక్/క్యూఆర్ కోడ్ ద్వారా కూడా తమ సహాయకుల వివరాలను సులభంగా నమోదు చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు.మీ భద్రతే మా ప్రాధాన్యత అనే నినాదంతో సాగుతున్న ఈ మీ సురక్ష కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని పోలీసులకు సహకరించాలని,ప్రజల భాగస్వామ్యంతోనే నేరరహిత సమాజం సాధ్యమవుతుందని నాచారం పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రావన్స్ ఆర్ట్స్ & కల్చరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా డాన్సింగ్ స్టార్స్ - 2026 స్టేట్ లెవల్ కల్చరల్ ఫెస్ట్






**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** అంధులు,అనాధలు,వృద్ధుల సహాయర్థమై.. శ్రావన్స్ ఆర్ట్స్ & కల్చరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాన్సింగ్ స్టార్స్ – 2026 స్టేట్ లెవల్ కల్చరల్ ఫెస్ట్ కళోజి కళా క్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ...ఇందులో అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. కళలను అభివృద్ధి చేయాలి,కళాకారులకు ఒక మంచి వేదికను కల్పించాలి,వారి టాలెంట్ ను ప్రపంచానికి తెలియజేయాలి అనేదే మా ముఖ్య ఉద్దేశ్యం. దీనితో పాటు అంధులు,అనాధలు,వృద్ధులకు సహాయం చేసే కార్యక్రమాలు కూడా నిర్వహించబోతున్నామని,గతంలో కూడా మేము అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఇదివరకు నిర్వహించిన కార్యక్రమాలకు టాప్ కొరియోగ్రాఫర్స్ అయిన శేఖర్ మాస్టర్,యశ్వంత్ మాస్టర్ లను మన వరంగల్ కు తీసుకురావడం జరిగిందని,ఈసారి ఫోక్ సాంగ్స్ తో అదిరిపోయే స్టెప్స్ తో యావత్ ప్రపంచాన్ని డాన్స్ మయం చేస్తున్న కొరియోగ్రాపర్ శేఖర్ వైరస్ ను తీసుకొచ్చామన్నారు ముఖ్య అతిథులుగా వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య,వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం బెస్ట్ ఫర్ఫామర్స్ కు అతిథుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఫౌండర్,ప్రెసిడెంట్ గాదే శ్రవణ్ కుమార్,వీరితో పాటు వైస్ ప్రెసిడెంట్ గాదె సందీప్ కుమార్,డాన్స్ మాస్టర్ సౌరం జితేందర్,ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## కళాకారులు కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి కాలోజీ కళాక్షేత్రంలో రాయితీ కల్పించాలి

- అన్నమాచార్య ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షుడు సూత్రపు అభిషేక్
- అన్నమాచార్యుల 618వ జయంత్యుత్సవాలు & వార్షికోత్సవాలు-2026





**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** అన్నమాచార్య ఆర్ట్స్ అకాడమీ,అన్నమయ్య సాహితీ కళా వికాస పరిషత్ ఆధ్వర్యంలో తొలి తెలుగు వాగ్గేయకారులు,పదకవితా పితామహులు తాళ్ళపాక అన్నమాచార్యుల 618వ జయంత్యుత్సవాలు & వార్షికోత్సవాలు-2026 హనుమకొండ అంబేద్కర్ భవన్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నమాచార్య ఆర్ట్స్ అకాడమి వ్యవస్థాపక అధ్యక్షులు,సూత్రపు అభిషేక్ మాట్లాడుతూ...తొలి తెలుగు వాగ్గేయకారులు,పదకవితా పితామహులు తాళ్ళపాక అన్నమాచార్యుల వారి 618వ జయంత్యుత్సవాలను & అన్నమాచార్య ఆర్ట్స్ అకాడమి వార్షికోత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలకు విశేష స్పందన లభించిందన్నారు.ఈ కార్యక్రమాలలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి కళాకారులు పాల్గొని ప్రదర్శనలు చేశారని అన్నమాచార్య ఆర్ట్స్ అకాడమి 7 వసంతాలు పూర్తిచేసుకుని 8వ వసంతంలోకి అడుగు పెట్టిందని తెలిపారు. ప్రదర్శనల అనంతరం కళాకారులను సర్టిఫికెట్స్ మేమెంటోస్ అందచేసి సత్కరించారు. ప్రభుత్వం కళలను ప్రోత్సహించి కళాకారులు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి వేదికగా కాలోజీ కళాక్షేత్రంలో కొంత రాయితీ కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో అకాడమీ చైర్మన్ సూత్రపు శేషయ్య - విజయ లక్ష్మీ,అన్నమాచార్య ఆర్ట్స్ అకాడమి వ్యవస్థాపక అధ్యక్షులు,సూత్రపు అభిషేక్ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్కిరాల అకేరు వాగు ఇసుక అక్రమ రవాణా అరికట్టాలి

- భూగర్భ జలాలు కాపాడాలి: రైతు సమ్మెట అశోక్ గౌడ్ డిమాండ్



**తొలి అక్షరం/నర్సింహులపేట మే 16:** నర్సింహులపేట మండలంలోని అక్కిరాల అకేరు వాగు ఇసుక అక్రమ రవాణా అరికట్టాలని, భూగర్భ జలాలను కాపాడాలని నర్సింహుల పేట గ్రామానికి చెందిన అక్కిరాల రైతు సమ్మెట అశోక్ ప్రభుత్వంను డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్కిరాల ఆకేరువాగు పరిధిలో నాలుగు ఎకరాల పొలం ఉన్నది. కుటుంబానికి జీవనాధారం దాని గత కొంతకాలం మా అక్కిరాల ఆకేరు వాగులో విచ్చలవిడి అక్రమ ఇసుక రవాణా వల్ల పొలం నీటి వనరులు పూర్తిగా దెబ్బతింటున్నాయి. మేము ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలను ప్రభుత్వం, మండల రెవిన్యూ, పోలీస్ అధికారులు తక్షణమే సమస్య ను పరిష్కరించాలన్నారు. ఇసుక ను అక్రమంగా తరలిస్తూ వ్యాపారులు కోట్లు సంపాదిస్తున్న అధికారులు స్పందించడం లేదని విమర్శించారు. తక్షణమే దీనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇసుక అక్రమ రవాణా వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని, భూగర్భ జలాలు కాపాడాలని అన్నారు. రైతుల పంట పొలాలు ఎండిపోకుండా ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అకేరు వాగు పరిరక్షణ కోసం ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు.

## పోకిరీల వేటలో... 'షీటీమ్స్'

- మఫ్టీలో ఆకతాయిలు, కన్నేసిన పోలీసులు



**తొలి అక్షరం / నర్సింహులపేట, మే 16 :** మహిళలు, యువతుల భద్రత కోసం నర్సింహుల పేట పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. షీ టీమ్ పోలీసులు ముఫ్టీ దుస్తుల్లో తిరుగుతూ ఈవ్ టీజర్ల కదలికలపై నిఘా పెట్టారు. మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆల యం పరిసరాలు, అంగడి ప్రాంతాల్లో పోలీసులు అప్రమత్తమయ్యా రు. యూనిఫాం లేకుం డా సామాన్యుల్లా తిరుగుతూ మహిళలను వెంబడించడం, అసభ్యంగా మాట్లాడడం వంటి చర్యలకు పాల్పడుతున్న వారిని గుర్తించే ప్రయత్నం చేశారు. మహిళల భద్రత విషయంలో రాజీ పడేది లేదని పోలీసులు హెచ్చరించారు. ఈవీజింగ్కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇటువంటి కేసులు నమోదైతే యువకుల భవిష్యత్తుపై ప్రభావం పడే అవకాశం ఉందని సూచించారు. షీ టీమ్ పోలీసుల నిఘాతో మహిళలకు భరోసా కలిగిందని స్థానికులు తెలిపారు. రద్దీ ప్రాంతాల్లో పోలీసుల పర్యవేక్షణ కొనసాగించడం అభినందనీయమని పేర్కొన్నారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవం ర్యాలీని ప్రారంభించిన డాక్టర్ సంధ్య





**తొలి అక్షరం/షాద్ నగర్, మే 16:** భారతదేశంలో ప్రతి సంవత్సరం మే 16వ తేదీన జాతీయ డెంగ్యూ దినోత్సవం జరుపుకుంటారు. కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు జాతీయ డెంగు దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఈ రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చించోడు లో డాక్టర్ సంధ్య ఎం ఎల్ హెచ్ పి వైద్యాధికారి జాతీయ డెంగ్యూ దినోత్సవం ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ హెల్త్ ఎడ్యుకేట్ ఆర్ జె శ్రీనివాసులు డెంగు వ్యాధి నివారణ గురించి దోమల నివారణ గురించి స్లోగన్స్ చెప్పుకుంటూ ర్యాలీని చించోడు గ్రామంలో ముందుకు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, హెల్త్ సూపర్వైజర్లు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటెడ్ జె.శ్రీనివాసులు మాట్లాడుతూ డెంగ్యూ ఒక ప్రమాదకరమైన వైరల్ జ్వరము అని, ఇది డెంగ్యూ ఫేవర్ వ్యాధిని కలిగించే ఏడిస్ దోమ కాటు ద్వారా వ్యాపిస్తుందని తెలిపారు. డెంగ్యూ వచ్చినప్పుడు అధిక జ్వరం తీవ్రమైన తలనొప్పి కళ్ళ వెనుక నొప్పి శరీరం నొప్పులు వాంతులు మరియు చర్మంపై ఎర్రటి మచ్చలు కనిపిస్తాయి అని, కొన్ని సందర్భాల్లో ఇది ప్రాణాపాయం కూడా కలిగించవచ్చు అని జె.శ్రీనివాసులు చెప్పారు.అందుకే ముందు జాగ్రత్తలు చాలా అవసరమని తెలిపారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూడడం, నీటి ట్యాంకులు మరియు పాత్రలను మూతపెట్టడం, పాత టైర్లు మరియు కొబ్బరి చెక్కలలో నీరు నిల్వ కాకుండా తొలగించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.డెంగ్యూ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రి వెళ్లి డాక్టర్ ను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. గ్రామాలలో పరిశుభ్రత పాటించడం ద్వారా డెంగ్యూ నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. చివరగా నేను చెప్పేది ఒకటే అని హెల్త్ ఎడ్యుకేటర్ జె .శ్రీనివాసులు "డెంగ్యూ పై అవగాహన పెంచుదాం...దోమల పెరుగుదలను అరికడుదాం...ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం...."చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎమ్.ఎల్. హెచ్. పి . వైద్య అధికారులు డాక్టర్ సంధ్య ,డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ ప్రవీణ, హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, హెల్త్ సూపర్వైజర్ శ్రీ రామ, ఏఎన్ఎంలు లలిత, మధువాణి, హాస్పటల్ సిబ్బంది శ్రీనివాసులు, మణెమ్మ మరియు ఆశలు పాల్గొన్నారు.

# అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

### రైతుల ధాన్యం కొనుగోలు చేయాలని ఉద్యమాలు చేస్తుంటే అరెస్టులు చేయడం దుర్మార్గం: పల్లగొర్ల మోదీరాందేవ్

**తొలి అక్షరం/రామన్నపేట మే 17:** రామన్నపేట మార్కెట్లలలో ధాన్యం పోసి 2నెలలు దాటిన ధాన్యం కొనుగోలు చేయట్లేదని యాదాద్రి భువనగిరిజిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా చేయాలని లిరైతు సంఘాలు పిలుపుమేరకు పెద్ద తుమ్మలగూడెం రైతుల ఆధ్వర్యంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్, ఎడ్ల మహాలింగం బయలుదేరి రామన్నపేటకు వచ్చిన క్రమంలో అరెస్టు చేసి రామన్న పోలీస్ స్టేషన్ కు తరలించారులివారు తెలిపిన వివరాల ప్రకారం కలెక్టరేట్ వద్ద 11:30 కు ధర్నా చేయాలని రైతు సంఘాల పిలుపుమేరకు భువనగిరికి బయలుదేరుతున్న క్రమంలో పోలీసులు ఫోన్ లొకేషన్ ట్రాక్ చేసి రామన్నపేట పిఎస్ మెయిన్ రోడ్డు వద్ద ఎస్సై నాగరాజు వారి బృందం20 మంది పోలీసులతో కలిసి అరెస్టు చేశారు సాయంత్రం 6 గంటలకు విడుదల చేశారు ఈ క్రమంలో రైతు సంఘం నాయకులకు పోలీసులకు వాగ్వాదం జరిగిం ది రోడ్డుపై నుండి రౌడీలను గూండాలను అరెస్టు చేసినట్టుగా బలవంతంగా గుంజుకొచ్చి అరెస్టు చేసే ప్రభుత్వానికి రానున్న రోజుల్లో రైతులే బుద్ధి చెప్తారు అన్నారు రైతులు మాట్లాడుతూ మార్కెట్లలో ధాన్యం బోసి నెలలు గడుస్తున్న కొనకపోవడంతో వర్షాలతో ధాన్యం తడుస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, అమాలి వాళ్లను లారీలను పెద్ద మొత్తంలో అందుబాటులో ఉంచాలని రైస్ ధాన్యం స్టోరేజ్ కి గిడ్డంగులను ఏర్పాటు చేయాలని మిల్లుల దోపిడిని అరికట్టాలి క్వింటాలుకు ఐదారు కేజీలు కట్ చేస్తున్న రైస్ మిల్లులను సీజ్ చేయాలని, కాంట వేసిన24 గంటల్లో రైతులకు డబ్బులు వేయాలని, అవినీతికి పాల్పడుతున్న అధికారులను తీసివేయాలని ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెప్పి రైతులను అరిగోసలు పెడుతుంది అధికారంలోకి రాగానే రైతు డిక్లరేషన్ ఇంప్లిమెంట్ చేస్తామని చెప్పి దాన్ని ఊసే లేదు రైతు బంధు కు మంగళం పలికి, రైతు కూలీల మాటే లేదు, రైతే రాజు చేస్తామని చెప్పి రైతులపైనే రాజకీయం చేస్తున్న ఈ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్తాం అన్నారు కనుక వెంటనే ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు చేయాలి ఎలాంటి కటింగ్ లేకుండా




చూడాలి 24 గంటల్లో రైతుల అకౌంట్లో డబ్బులు పడేలా చేయాలని రైతులన్నారు లిఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీసీ యువజన సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం

# మీ సురక్ష తోనే కాలనీల్లో పూర్తి భద్రత

- ప్రజల రక్షణే మొదటి ప్రాధాన్యత
- సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.రవి
- ఇళ్లలో ఉండే టెనెంట్స్, వర్కర్ల వివరాలు ఎన్‌రోల్ చేసుకోవాల్సిందే: ఎస్సై మాధవ రెడ్డి

**తొలి అక్షరం రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే16:** సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ,ప్రజల భద్రతే ధ్యేయంగా మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో 'మీ సురక్ష' (సిటిజన్ సేఫ్టీ సర్వీసెస్) ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ట్రైకలర్స్ పామ్ గ్రోవ్ గేటెడ్ కమ్యూనిటీ వద్ద స్థానిక నివాసితులతో కలిసి సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.రవి ఈ సదస్సును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సిఐ డి. రవి మాట్లాడుతూ.....ప్రజల రక్షణే మా మొదటి ప్రాధాన్యత అని అన్నారు.ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో ఉండే టెనెంట్స్ (కిరాయిదారులు),డొమెస్టిక్ వర్కర్స్ (పనిమనుషులు), సెక్యూరిటీ స్టాఫ్ వివరాలను తప్పనిసరిగా పోలీసు రికార్డుల్లో నమోదు చేయించుకోవాలి అని తెలిపారు. కమ్యూనిటీలో ఒంటరిగా నివసించే వృద్ధుల (సీనియర్ సిటిజన్స్) రక్షణ కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం అని తెలిపారు.ప్రతి ఒక్కరూ హాక్ఐ అల్ట్రా యాప్ డౌన్‌లోడ్ చేసుకుని వివరాలను వెరిఫై, ఎన్‌రోల్ చేసుకోవాలి అని సూచించారు.పరిసరాల్లో ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి అని కోరారు.

**పూర్వాపరాలు తెలుసుకోవడం ముఖ్యం: ఎస్సై మాధవ రెడ్డి**

అనంతరం ఎస్సై మాధవ రెడ్డి మాట్లాడుతూ..ప్రతి యజమాని తమ ఇళ్లలో పనిచేసే వారి, కిరాయికి ఉండే వారి పూర్వాపరాలను తెలుసుకోవడం చట్టపరంగా, భద్రతాపరంగా చాలా ముఖ్యం అని సూచించారు.మీ సురక్ష బ్యానర్ ద్వారా మేము అందిస్తున్న ఈ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి కోరారు. యాప్‌లో వివరాల నమోదు ప్రక్రియ చాలా సులభం. మీ వంతు బాధ్యతగా వివరాలను నమోదు చేసి పోలీసు వారికి సహకరించాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు,మహిళలు,చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోలీసుల పిలుపునకు సానుకూలంగా స్పందించారు.






# ఉప్పల్ ప్రయాణికులకు అలర్ట్

**- నేటి నుంచి వరంగల్ హైవే మూసివేత**

**- ఫ్లైఓవర్ పనుల నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లింపు**

**- నల్లచెరువు కట్ట వద్దకు తాత్కాలిక బస్ స్టాప్ మార్పు**

**- ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలన్న మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్**




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే16:** ఉప్పల్ రింగ్ రోడ్డు మీదుగా ప్రయాణించే వాహనదారులకు, ప్రయాణికులకు మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్,ట్రాఫిక్ పోలీస్ శాఖ కీలక సూచనలు జారీ చేశాయి.ఉప్పల్ ప్రాంతంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ ఫ్లైఓవర్ పిల్లర్ నిర్మాణ పనులు వేగవంతం కావడంతో ఈ దారిలో రేపటి నుంచి భారీగా ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.నేటి నుంచి ఉప్పల్ రింగ్ రోడ్డులో వరంగల్ వైపు వెళ్లే ప్రధాన రహదారిని తాత్కాలికంగా పూర్తిగా మూసివేయనున్నారు.

**తాత్కాలికంగా మారిన వరంగల్ బస్ స్టాప్: ఫ్లైఓవర్ నిర్మాణ పనుల కారణంగా ప్రస్తుతం ఉప్పల్**

జిహెచ్ఎంసి కార్యాలయం పక్కన ఉన్న వరంగల్, హనుమకొండ, యాదగిరిగుట్ట బస్సుల స్టాప్‌ను తాత్కాలికంగా నల్ల చెరువు కట్ట సమీపానికి మార్చడం జరిగింది.వరంగల్ వైపు వెళ్లే ప్రయాణికులందరూ నల్ల చెరువు కట్ట వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్ స్టాప్ నుండి బస్సులు ఎక్కి తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

**వాహనదారుల కోసం ప్రత్యామ్నాయ మార్గాలు ఇవే:**

రహదారి మూసివేత నేపథ్యంలో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా అధికారులు వాహనాలను క్రింది మార్గాల్లో మళ్లించనున్నారు.

**1. వరంగల్ నుండి హైదరాబాద్ వచ్చే వాహనాలు:**

వరంగల్ వైపు నుండి వచ్చే వాహనాలు మే ఫీల్ హోటల్ దాటిన తర్వాత ఉప్పల్ భగాయత్ మీదుగా నాగోల్ చేరుకోవాలి. అక్కడ సర్వీస్ రోడ్డు ద్వారా ప్రయాణించి, ఫ్లైఓవర్ కింద యూ-టర్న్ తీసుకొని హైదరాబాద్ నగరంలోకి ప్రవేశించాల్సి ఉంటుంది.

**2. హైదరాబాద్ నుండి వరంగల్ వెళ్లే వాహనాలు:** సిటీ నుండి వరంగల్ వెళ్లే వాహనాలు సర్వే ఆఫ్ ఇండియా జంక్షన్ వద్ద గల పిస్తా హౌస్ పక్క రోడ్డు నుండి బీరప్ప గడ్డ మీదుగా ప్రయాణించి జాతీయ రహదారి (ఎన్హెచ్ 163) లోకి ప్రవేశించి వరంగల్ వెళ్ళాలి.

**3. ఆర్టీసీ బస్సులు,భారీ వాహనాల (లారీల) మళ్లింపు:**

ఉప్పల్ భగాయత్ రోడ్డు చాలా ఇరుకైనది కావడం వల్ల భారీ వాహనాలకు ఇక్కడ అనుమతి లేదు. వరంగల్ నుండి హైదరాబాద్ వచ్చే బస్సులు,లారీలు ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) మీదుగా హయత్ నగర్ ద్వారా హైదరాబాద్ చేరుకోవాలి.

**హైదరాబాద్ నుండి వరంగల్ వెళ్లే భారీ వాహనాలు:**

ఎల్బీనగర్, హయత్ నగర్ మీదుగా ఓఆర్ఆర్ ఎక్కి ఘట్‌కేసర్ దాటుకుని వరంగల్ వైపు వెళ్ళవలసి ఉంటుంది. నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు,నిర్మాణ పనులు సజావుగా సాగడానికి ప్రజలందరూ సహకరిం చాలని, పోలీస్ శాఖ,మున్సిపల్ అధికారులు సూచించిన ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకుని ప్రయాణాలు ప్రణాళికలు చేసుకోవాలని ఎంఎంసి అధికారులు కోరారు.

# ఉప్పల్ ప్రభుత్వ దవాఖానాకు కూలర్ల పంపిణీ

**- రోగులు,సిబ్బందికి ఉపశమనం కలిగించడం అభినందనీయం**

**- సామాజిక సేవలో ప్రెస్ క్లబ్, యమునాబాయి ట్రస్ట్ ముందుండాలి**

**- ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే16:** తీవ్రమైన ఎండల నేపథ్యంలో ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులు,వైద్య సిబ్బందికి ఉక్కపోత నుండి ఉపశమనం కలిగించేందుకు కాలేరు యమునాబాయి మెమోరియల్ ట్రస్ట్,ఉప్పల్ ప్రెస్ క్లబ్ (ప్రింట్,ఎలక్ట్రానిక్) సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం కూలర్లను పంపిణీ చేశారు.ఉప్పల్ ప్రభుత్వ దవాఖానాలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కూలర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..సమాజంలో సేవాభావంతో పనిచేస్తున్న కాలేరు యమునాబాయి ట్రస్ట్ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు.ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకురావడమే కాకుండా, ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్న ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రతినిధుల చొరవను ఆయన కొనియాడారు.ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం గొప్ప విషయమని, బాధ్యతతో ముందుకు వచ్చే ఇలాంటి సంస్థలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రజా ప్రయోజన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు.

**పదేళ్లుగా సేవా పథంలో:** కాలేరు యమునాబాయి ట్రస్ట్ చైర్మన్ కాలేరు జై నవీన్ మాట్లాడుతూ..గత పదేళ్లుగా నిరంతరాయంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గంలో అనేక సామాజిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

**జర్నలిస్టులకు ఇన్సూరెన్స్, హెల్త్ క్యాంప్:** ఉప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్ మాట్లాడుతూ..ప్రెస్ క్లబ్ కేవలం వార్తలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతోందన్నారు. త్వరలోనే క్లబ్ సభ్యులందరికీ ఉచిత ఇన్సూరెన్స్ (భీమా) సౌకర్యం కల్పించడంతో పాటు, ప్రజల కోసం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నట్లు ఆయన ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ సౌశిల్యారాణి,ఫార్మసిస్ట్ నగేష్, ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆనందా నరసింహారెడ్డి,ముఖ్య సలహాదారులు కంచుకట్ల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ పయ్యావుల సంతోష్, ఉపాధ్యక్షులు ఎడపాక సురేష్, బోడ ప్రవీణ్, ఓరుగంటి నరేందర్, కార్యనిర్వాహణ కార్యదర్శి కె. కరుణాకర్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ డి. దేవకుమార్, సాంస్కృతిక కార్యదర్శి షేక్ యాకూబ్ పాషా, కోశాధికారి రెడ్డిమల్ల యాదగిరి, జి. సోని పాల్గొన్నారు. అలాగే బిఆర్ఎస్ నాయకులు అన్య బాలకృష్ణ, జెట్టా కిషోర్, నరేందర్ రాజు, సంజయ్ జెన్, సూరం శంకర్, మాస శేఖర్, నిరంజనా చారి, కైసర్ ఖదీర్, రవి ప్రసాద్, గణేష్ నేత, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## జననగణన గడువులోపు పూర్తి చేయండి: ఇంచార్జి కమిషనర్ శారదా దేవి

**తొలి అక్షరం/తిరుపతి మే 16:-**జననగణన 2027 ను గడువు లోపు పూర్తి చేయాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి అధికారులు, సిబ్బందికి సూచించారు. జనన గణన 2027 లో బాగంగా ఇంటింటి నుండి సమాచారాన్ని సేకరించే విధానాన్ని శనివారం ఆమె పరిశీలించారు. ఎన్యుమరేషన్ ఆప్ ద్వారా ఏయే వివరాలను ఎలా నమోదు చేస్తున్నారనే విషయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కమిషనర్ మాట్లాడుతూ నగరంలో జనన గణన సమాచార సేకరణ ఆలస్యం అవుతోందని తెలిపారు. జననగనణ చేసేందుకు 625 మంది ఎన్యుమరేటర్లు, 71 మంది సూపర్ వైజర్లు, 21 మంది ఫీల్డ్ ట్రైనర్లు ఉన్నారని వారందరికీ టార్గెట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అయినా ఎందుకు ఆలస్యం అవుతోందని ప్రశ్నించారు. ఇది ఏమైనా మీకు ఇచ్చిన గడువు లోపు పూర్తి చేయాలని తెలిపారు. ఈ జననగణన లో ఎక్కడా పొరపాట్లు జరగకుండా అన్ని వివరాలు యాప్ లో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి మధుసూదన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు కరుణాకర్, మోహన్, తదితరులు ఉన్నారు.



# ప్రమాదకరంగా విద్యుత్ తీగలు..

**● నూతన స్తంభాల ఏర్పాటు కోరుతున్న రైతు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ వస్తం) మే16:** మండలంలోని పోలెపల్లి గ్రామంలో గతేడాది వీచిన భారీ ఈదురు గాలుల కారణంగా పలు విద్యుత్ స్తంభాలు విరిగిపోయి ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయని గ్రామానికి చెందిన యువ రైతు పయ్యావుల ప్రవీణ్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. విరిగిపోయిన స్తంభాల స్థానంలో ఇప్పటివరకు నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయకపోవడంతో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా వేలాడుతున్నాయని తెలిపారు.వ్యవసాయ పనుల నిమిత్తం పొలాలకు భయాందోళనలకు గురవుతూ వెళ్లాల్సి వస్తుందన్నారు. సమస్య పరిష్కారం కోసం పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించినప్పటికీ కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటున్నారని ఆరోపించారు. అంతేకాకుండా మామూల్లు ఇవ్వలేదనే కారణంతో తమ సమస్యను పట్టించుకోవడం లేదని వాపోయారు.ఈ విషయంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను సరిచేసి, విరిగిన స్తంభాల స్థానంలో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని రైతు ప్రవీణ్ యాదవ్ కోరారు.

# ఒంటరి మహిళలే లక్ష్యం..ఉపాధి ఆశ చూపి దోపిడీ -నిందితుడు అరెస్ట్

**● రూ.19 వేల విలువైన నగదు,సెల్ ఫోన్ స్వాధీనం**

**● కేసు ఛేదించిన ఉప్పల్ పోలీసులు**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే16:**బస్ స్టాండ్లు,లేబర్ అడ్డాల వద్ద ఒంటరిగా ఉండే మహిళలను లక్ష్యంగా చేసుకుని,తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు ఇస్తామని ఆశ చూపి దోపిడీలకు పాల్పడుతున్న ఒక కిలాడి దొంగను ఉప్పల్ పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు.నిందితుడి నుంచి రూ.4వేల నగదుతో పాటు ఒక ఒప్పో సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం...కర్నూలు జిల్లాకు చెందిన ఒక మహిళ ఎల్బీనగర్‌లోని వడ్డెర బస్తీలో నివసిస్తూ హౌస్ కీపింగ్ పని చేస్తోంది.ఈ నెల 14వ తేదీన మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో ఆమె ఎల్బీనగర్ రింగ్ రోడ్ వద్ద తన కుమార్తె ఇంటికి వెళ్లేందుకు నిలబడింది.ఆ సమయంలో అక్కడికి వచ్చిన నిందితుడు ఉప్పల్‌లోని ఒక ఫార్మా కంపెనీలో చెట్లకు నీళ్లు పోసే పని ఉందని గంట పనిచేస్తే రూ.2వేలు ఇస్తానని నమ్మబలికాడు. అతని మాటలు నమ్మిన మహిళ అతనితో కలిసి వెళ్ళింది.నిదితుడు ఆమెను ఉప్పల్ సమీపంలోని ఒక నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి అసభ్యంగా ప్రవర్తించాడు.బాధితురాలు గట్టిగా అరుస్తూ ప్రతిఘటించడంతో ఆమె ముఖం,మెడ,వెన్నుపై విచక్షణారహితంగా కొట్టి బెదిరించాడు.అనంతరం ఆమె వద్ద ఉన్న రూ.4వేల నగదు,ఒప్పో మొబైల్‌ను బలవంతంగా లాక్కుని పారిపోయాడు.బాధితురాలి ఫిర్యాదు మేరకు ఉప్పల్ పోలీసుల (సిఆర్ నెం.649/2026) కేసు నమోదు చేశారు.

**సీసీటీవీ ఫుటేజీలతో దొరికిపోయాడు:**

మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి.సుమతి, ఐపీఎస్ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన పోలీసులు..ఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించారు.విశ్వసనీయ సమాచారంతో నిందితుడు ఉప్పల్‌కు చెందిన ఎలక్ట్రీషియన్ గా గుర్తించి ఈ నెల 15న ఉప్పల్ వి.టి కమాన్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. పాత నేరస్థుడే..నిందితుడు మద్యానికి బానిసై,సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో నేరాల బాట పట్టాడు.గతంలో (2022లో) ఇతను ఒక ఎన్‌డీపీఎస్ కేసులో జైలుకు కూడా వెళ్లి వచ్చాడు. జైలు నుంచి వచ్చాక కూడా బుద్ధి మార్చుకోకుండా ఇలాంటి ఘాతుకాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన ఉప్పల్ డీసీపీ కె.సురేష్ కుమార్, అదనపు డీసీపీ ఎన్. వెంకటరమణ, ఏసీపీ వై.వెంకట్ రెడ్డి, ఉప్పల్ ఇన్స్‌పెక్టర్ వై. రామలింగారెడ్డి,సిబ్బందిని కమిషనర్ అభినందించారు.

# టోల్‌గేట్ వద్ద బ్లాక్ స్పాట్స్ పరిశీలన




**తొలి అక్షరం/కర్నూలు మే 16:-** కర్నూలు జిల్లా పంచలింగాల టోల్‌గేట్ వద్ద బ్లాక్ స్పాట్స్ పరిశీలన యాత్ర బస్సు ప్రారంభించారు. శనివారం కర్నూలు జిల్లా పంచలింగాల టోల్‌గేట్ వద్ద నిర్వహించిన బ్లాక్ స్పాట్స్ పరిశీలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పాల్గొన్నారు.బ్లాక్ స్పాట్స్ పరిశీలన యాత్ర బస్సును జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పంచలింగాల టోల్‌గేట్ పరిసర ప్రాంతాల్లో గుర్తించిన ప్రమాదకర ప్రాంతాలను పరిశీలించి, రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై పోలీసు అధికారులకు, మరియు హైవే అధికారులకు పలు సూచనలు చేశారు.రోడ్డు భద్రత విషయంలో నిర్లక్ష్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలకు కారణమయ్యే అంశాలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని అధికా రులు ఆదేశించారు. ముఖ్యంగా బ్లాక్ స్పాట్స్ వద్ద హెచ్చరిక బోర్డులు, స్పీడ్ నియంత్రణ చర్యలు, సరైన లైటింగ్, రహదారి గుర్తులు ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రజలు కూడా ట్రాఫిక్ నిబంధ నలు పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



## క్రమశిక్షణ కలిగిన నటుడు విజయ్: మాళవిక

కోలీవుడ్ అగ్ర కథానాయకుడు, తమిళనాడు సీఎం విజయ్‌పై నటి మాళవిక మోహనన్ ప్రశంసలు కురిపించారు. విజయ్‌తో కలిసి మాస్టర్ సినిమాలో నటించిన ఆమె ఆయనతో తనకున్న స్నేహం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఆ షూటింగ్‌లోనే విజయ్‌ను తొలిసారి కలిసినట్లు చెప్పారు.మాస్టర్' సినిమా మొదటిరోజు షూటింగ్‌లోనే చాలా కష్టమైన సీన్ చేయాల్సి వచ్చింది. నా డైలాగ్స్ మీదే దృష్టిపెట్టాను. ఆయన మాత్రం ఎలాంటి కష్టమైన సీన్‌లో నటించాల్సి వచ్చినా చాలా ప్రశాంతంగా ఉంటారు. ప్రతి విషయాన్ని గమనిస్తూ పూర్తిగా పని పైనే ఫోకస్ చేస్తారు. చాలా సరదాగా ఉంటారు. ఎప్పుడు అవసరం వచ్చినా ఫోన్ చేయగలిగే స్వేచ్ఛ ఇచ్చారు. అంత పెద్ద స్టార్ అయినప్పటికీ అలా అందుబాటులో ఉండడం చాలా గొప్ప విషయం అని చెప్పారు. విజయ్ క్రమశిక్షణ తనపై ప్రభావం చూపిందని ఆమె అన్నారు. 'మోహన్‌లాల్, రజనీకాంత్, విజయ్ లాంటి సీనియర్ నటుల సినిమాల్లో పనిచేయడం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు. ఉదయం 7 గంటలకు కాల్‌షీట్ ఉంటే 6:55కే సెట్స్‌లో ఉంటారు. అలాంటి వారి వల్ల నిర్మాతలకు డబ్బు వృథా కాదు అని తెలిపారు. 'మాస్టర్' సినిమాలో విజయ్‌తో కలిసి డ్యాన్స్ చేసే అవకాశం రాలేదని సరదాగా ఇప్పటికీ ఆయనతో చెబుతుంటానని మాళవిక నవ్వుతూ చెప్పారు.




## అగ్రతారల మూవీకి త్రిష దూరం

**- కమల్, రజనీ సినిమాను తిరస్కరించినట్లు వార్తలు**

వరుస సినిమాలతో సందడి చేస్తున్నారు నటి త్రిష. ఇప్పుడు ఆమెకు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అగ్ర కథానాయకులు కమల్ హసన్ – రజనీకాంత్ కలిసి నటిస్తోన్న చిత్రంలో ఆమెను ఎంపిక చేసినట్లు గతంలో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రం కోసం ఆమె భారీగా పారితోషికం తీసుకోనున్నట్లు కూడా ఎన్నో వార్తలు చక్కర్లు కొట్టాయి. అయితే, తమిళనాడు ఎన్నికల ఫలితాల అనంతరం త్రిష సినిమాల ఎంపికల్లోనూ ఎన్నో విషయాలు ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అందులోభాగంగానే ఈ సినిమా కోసం ఏకంగా రూ.12 కోట్లు ఆఫర్ చేసినప్పటికీ ఇందులో నటించేందుకు ఆమె సుముఖత చూపించడం లేదని ఆంగ్ల మీడియాలో కథనాలు వస్తున్నాయి. కమల్ హసన్ – రజనీకాంత్ 46 ఏళ్ల తర్వాత కలిసి నటిస్తుండడంతో ఈ ప్రాజెక్ట్‌పై అందరిలో ఆసక్తి నెలకొంది. వీరి స్థాయికి తగినట్లే అగ్రకథానాయికను ఎంపిక చేయాలని టీమ్ త్రిషను తీసుకోనుందని గతంలో వార్తలు వచ్చాయి. భారీ పారితోషికం ఆఫర్ చేసినప్పటికీ ఆమె దీన్ని రిజెక్ట్ చేయడం వెనక బలమైన కారణం ఉందని టాక్. ఈ సినిమాను ఉదయనిధి స్టాలిన్‌కు చెందిన రెడ్‌జెయింట్ నిర్మాణసంస్థ తెరకెక్కించడంతో ఆమె తిరస్కరించినట్లు ఆంగ్ల మీడియా పేర్కొంది. అసలు త్రిష ఈ ప్రాజెక్ట్‌లో నటిస్తున్నారా లేదా అనే దానిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇక తాజాగా 'వీరభద్రుడు'లో లాయర్ ప్రీతిగా మెప్పించారు త్రిష. ప్రస్తుతం చిరంజీవికి జోడీగా 'విశ్వంభర'లో నటిస్తున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ ఫిల్మ్‌గా రూపొందుతోంది.

## పెద్ది ట్రైలర్..జస్ట్ వావ్ అంటూ చిరు లీక్స్

**• ముందే ట్రైలర్ చూసి ..బృందాన్ని ప్రశంసించిన చిరంజీవి**

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది'పై అభిమానుల్లో భారీగా అంచనాలు ఉన్నాయి. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రం మే 18న విడుదల కాబోతున్న ట్రైలర్‌ను మెగాస్టార్ చిరంజీవి ముందే వీక్షించారు. ట్రైలర్ చూసిన అనంతరం ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, చిత్ర యూనిట్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. ట్రైలర్ గురించి చిరంజీవి ట్వీట్ చేస్తూ.. ఇప్పుడే పెద్ది ట్రైలర్ చూశాను, జస్ట్ వావ్ అంతే! 3 నిమిషాల పాటు సాగిన ఈ ట్రైలర్ ప్యూర్ పవర్ ప్యాక్డ్‌గా ఉంది. చరణ్, బుచ్చిబాబు, రెహమాన్.. ఇలా ఒక్కొక్కరు తమ బెస్ట్ అవుట్‌పుట్ ఇచ్చారు. అందరూ కలిసి బాక్సాఫీస్‌ను రఫ్ఫాడించేశారు. ఈ సినిమా గురించి మనం ఎంత ఊహించుకున్నా, ఈ ట్రైలర్ దాన్ని మించి ఉంటుంది. ఇందులో ఎమోషన్, ఎలివేషన్, మ్యాడ్నెస్ అన్నీ నెక్స్ట్ లెవెల్‌లో ఉన్నాయి అని చిరు కొనియాడారు. ఎప్పటికప్పుడు తన సినిమాలకు లేదా చరణ్ సినిమాలకు సంబంధించిన ఆసక్తికర విషయాలను లీక్ చేస్తూ అభిమానులను అలరించే చిరంజీవి, ఈసారి కూడా తన అలవాటును రిపీట్ చేశారు. 'చాలా రోజులయ్యింది మీకు 'చిరు లీక్స్' ఇచ్చి' అంటూ సరదాగా వ్యాఖ్యానిస్తూ, పెద్ది ట్రైలర్‌లోని ఒక పవర్‌ఫుల్ డైలాగ్‌ను ఆయన లీక్ చేశారు. 'మీరందరూ నేను ఆడానని అనుకుంటున్నారు నేను పోరాడాను సారు.. అంటూ ట్రైలర్‌లోని ఈ డైలాగ్ ఎంతో అద్భుతంగా ఉందంటూ మెగాస్టార్ ప్రశంసించారు. ఈ క్రమంలోనే దర్శకుడు బుచ్చిబాబుకు క్షమాపణలు చెబుతూ.. 'సారీ బుచ్చిబాబు.. ట్రైలర్ చూశాక కంట్రోల్ తప్పి లీక్ చేయాల్సి వచ్చింది' అంటూ చిరంజీవి చమత్కరించారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం ట్రైలర్ మే 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. మెగాస్టార్ స్వయంగా ఇచ్చిన ఈ రివ్యూతో మెగా అభిమానుల్లో, సినీ ప్రేక్షకుల్లో 'పెద్ది' ట్రైలర్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకాయి.



## రవితో రిలేషన్స్ వదులుకుంటున్నా...

**• ట్రోల్స్ భరించలేక..చెన్నై వదిలి వెళుతున్నా...**

**• గాయని కెనీషా సుదీర్ఘ పోస్ట్**

తమిళ నటుడు జయం రవి (రవి మోహన్)తో రిలేషన్‌లో ఉన్నట్లు వస్తోన్న వార్తలపై కెనీషా స్పందించారు. రవితో తన రిలేషన్‌కు ముగింపు పలికినట్లు పరోక్షంగా చెప్పారు. ఈ మేరకు ఇన్‌స్టా వేదికగా సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. ఈ వార్తలతో తీవ్ర మనస్తాపానికి గురయ్యానని చెప్పిన ఆమె.. చెన్నై వదిలి వెళ్లిపోతున్నట్లు తెలిపారు. తనకెంతో ఇష్టమైన సంగీతాన్ని కూడా వదులుకుంటున్నట్లు చెప్పారు. ఇన్‌స్టా ఖాతాను డిలీట్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే నేను ఎన్నోసార్లు చెప్పాల్సిన దానికంటే ఎక్కువే చెప్పాను. ఈ కథలోకి నేను ఎంతో ప్రేమతో అడుగుపెట్టాను. కానీ ఇప్పుడు నిశ్శబ్దంతో వెనుదిరుగుతున్నాను. కొన్నిసార్లు ప్రపంచం మొత్తం అహంకారాలు, అవాస్తవ కథనాలతో నిండిపోతుంది. అక్కడ మంచితనానికి చోటు కూడా ఉండదు. అలాంటి పరిస్థితుల్లో ప్రేమ కూడా భారంగా మారుతుంది. ఒక మనిషిని రక్షించే ప్రయత్నంలో నేను చాలా కోల్పోయాను. కానీ నాకు ఇప్పుడు ఒక విషయం స్పష్టంగా అర్థమైంది. ప్రదర్శనలకే ప్రాధాన్యమిచ్చే ఈ లోకంలో మంచితనానికి విలువ లేదని అన్నారు. అతడు ఇక పూర్తిగా మీవాడే'. దీనిపై ఇక ఎలాంటి వివరణలు ఇవ్వను. ఇకపై నేను యుద్ధాలు చేయలేను. పోరాడనూ లేను. మంచి వ్యక్తులకు జీవించడానికి ఒక అవకాశం ఇవ్వాలని అనుకోవడం, వారికి అండగా నిలబడాలని ముందుకురావడం నా అమాయకత్వం. కానీ ఈ ప్రపంచం కేవలం అబద్ధాల కోరులు, మాయగాళ్లతో నిండిపోయింది. నేను అతడిని పూర్తిగా వదులుకుంటున్నాను. అలాగే, ఇప్పటివరకూ తీసుకున్న



బాధ్యతలన్నింటి నుంచి వైదొలుగుతున్నా. ఈలోకంలో త్యాగాలు చేసిన జీవితంలోని నిజాల కంటే.. భావోద్వేగాలతో అల్లిన కథలనే జనం నమ్ముతారు. మొత్తానికి మీరు కోరుకున్నదే జరిగిందని అంటూ నేను ఓడిపోయాను. చెన్నై వదిలి వెళ్లిపోతున్నాను. నా సంగీతాన్ని, నా థెరపీని, నా జీవితానికి సంబంధించిన ప్రతిదాన్ని వదిలేస్తున్నాను. తన భార్య ఆర్తి నుంచి విడిపోతున్నట్లు రవిమోహన్ 2024లో ప్రకటించారు. ఆ క్రమంలోనే.. గాయని కెనీషాతో రిలేషన్‌షిప్‌లో ఉన్నారంటూ రూమర్స్ వచ్చాయి.

## అనుపమ మరీచిక ట్రైలర్ విడుదల




టాలీవుడ్ యంగ్ హీరో విరాజ్ అశ్విన్, స్టార్ హీరోయిన్లు రెజీనా కాసాండ్రా, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'మరీచిక'. సతీష్ కాసెట్టి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా చిలకా ప్రోడక్షన్ బ్యానర్‌పై రాజీవ్ చిలకా, మేఘన చిలకా ఈ సినిమాను నిర్మిస్తున్నారు.
సస్పెన్స్, లవ్ అండ్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా అధికారిక ట్రైలర్‌ను చిత్ర యూనిట్ తాజాగా విడుదల చేసింది. ఈ సినిమా ట్రైలర్ చూస్తుంటే.. సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రానికి 'మ్యూజికల్ మాస్ట్రో ఇళయరాజా సంగీతం అందించడం విశేషం. ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అద్భుతమైన కథాంశంతో వస్తున్న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా మే 29న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.